



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

సోమవారం 25 ఆగస్టు 2025 - పేజీలు 8

# వైరస్‌లను.. గుర్తించడం ఎలా..!!




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రస్తుతం ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా చికున్ గున్యా, డెంగ్యూ, రొటో వైరస్, నోరో వైరస్, వైరల్ జ్వరాలు ఇప్పుడు ప్రజలను హడలెత్తిస్తున్నాయి. అనేక పల్లెలో జ్వరాలతో పడేశాయి. జ్వరపీడిత బాధితులతో ప్రభుత్వ ఆసుపత్రులన్నీ నిండిపోయాయి. బెడ్లు చాలక ఒక్కొక్క బెడ్డుపై ఇద్దరిని ఉంచున్నారు. అసలు ఈ వైరస్‌లు ఎందుకు వస్తాయి, ఎలా గుర్తించాలని తదితర వివరాలు మీకోసం...

ఎలా గుర్తించాలి ?

**1. చికున్ గున్యా :**

ఉన్నట్టుండి తీవ్ర జ్వరం .. 103 దాటొచ్చు. మోకాళ్ళు, మోక చేతుల వద్ద విపరీతమయిన నొప్పి, తల నొప్పి, కండరాల నొప్పి, కొన్ని సార్లు ఒంటిపై దద్దుర్లు

**2. డెంగ్యూ :**

చికున్ గున్యా లాగా ఉన్నట్టుండి తీవ్ర జ్వరం ... 104 దాక విపరీతమైన తల నొప్పి. కంటి వెనుక భాగంలో నొప్పి.కీళ్లు, కండరాల నొప్పి. ఒంటి పై దద్దుర్లు. ఈ రెంటి లక్షణాలు దాదాపు ఒక్కటే .. చికున్ గున్యా లో చేతులు కాళ్ళు ఎక్కువగా నొప్పి వేస్తాయి .డింగీ లో కంటి వెనుక భాగం లో నొప్పి.

**3. కరోనా వైరస్ :**

ఇప్పుడు రకరకాల మ్యుటెంట్ లు ఉన్నాయి. అన్నింటికీ కలిపి ఇవే లక్షణాలు అని చెప్పడం కష్టం. జ్వరం , దగ్గు, ఊపిరి ఆడకపోవడం , గొంతు నొప్పి , ముక్కు లో నుంచి చీమిడి .. రుచి పోవడం.. సాధారణ లక్షణాలు .

**4. రొటో వైరస్ :**

ఎక్కువగా పిల్లల్లో .విరేచనాలు , వాంతులు , జ్వరం , కడుపు నొప్పి , డి - హైడ్రేషన్ .

**మిగతా 3వ పేజీలో**

## అమలాపురం పార్లమెంటరీ పరిశీలకునిగా
# జీవీ ఆంజనేయులు

**చిత్తూరు పార్లమెంటరీ పరిశీలకులుగా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ పార్లమెంట్ కమిటీల ప్రతిపాదనల కోసం ముగ్గురిని పరిశీలకులుగా పార్టీ నియమించింది. పార్లమెంట్ వారీగా సర్వసభ్య కమిటీ వివరాలు ఈ విధంగా ఉన్నాయి:

1. అరకు (ఎస్టి) - బందెలం అశోక్, బడేటి రాధాకృష్ణ, కొండపల్లి శ్రీనివాస్
2. శ్రీకాకుళం - వంగలపూడి అనిత, నజీర్ అహ్మద్, కర్రోతు బంగార్రాజు
3. విజయనగరం - మహ్మద్ అహ్మద్ షరీఫ్, పీజీవీఆర్ నాయుడు (గన్నా బాబు), వాసంసెట్టి సుభాష్
4. విశాఖపట్నం - నిమ్మల రామానాయుడు, భూమిరెడ్డి

**మిగతా 3వ పేజీలో**

# యూరియాలో అవకతవక జరిగితే సహించేది లేదు

**సీఎం చంద్రబాబు - నేటి దినపత్రిక సూర్య ఎఫెక్ట్ - అయ్యా యూరియా అనే కథనానికి స్పందన**

**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్**

యూరియా రైతులకు సమృద్ధిగా అందే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం నేటి దినపత్రిక సూర్య పత్రికలో అయ్యా యూరియా అనే కథను ప్రచురితం కాగా, కథనానికి స్పందించిన ఆయన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివరాలు వెల్లడించారు .వ్యవసాయేతర అవసరాలకు యూరియా తరలిపోకుండా కట్టడి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎరువులు బ్లాక్ మార్కెట్కు తరలిస్తే కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఎరువుల లభ్యత, సరఫరాపై సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎస్, డీజీపీ, వ్యవసాయశాఖ, విజిలెన్స్ అధికారులతో



సమీక్షించారు. జిల్లాల వారీగా ఎరువుల లభ్యత, సరఫరా వివరాలపై ఆరా తీశారు. విజిలెన్స్ తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. యూరియా, ఎరువుల స్టాక్ చెకింగ్ చేపట్టాలని స్పష్టం చేశారు.ఎరువుల ధరలు పెంచి అమ్మిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. మార్క్ ఫెడ్ ద్వారా ఎంతమేర ఎరువులు సరఫరా జరుగుతుందో అధికారులు వివరించారు. ప్రైవేటు డీలర్లకు ఎరువుల కేటాయింపు తగ్గించి మార్క్ ఫెడ్ ద్వారానే ఎక్కువగా సరఫరా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. యూరియా సరఫరా విషయంలో రైతులు ఇబ్బంది పడకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. ఎరువులు పక్కదారి పట్టకుండా చూడాలన్నారు. ఎరువుల ధరలు పెంచి అమ్మిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. మార్క్ ఫెడ్ ద్వారా ఎంతమేర ఎరువులు సరఫరా జరుగుతుందో అధికారులు వివరించారు. ప్రైవేటు డీలర్లకు ఎరువుల కేటాయింపు తగ్గించి మార్క్ ఫెడ్ ద్వారానే ఎక్కువగా సరఫరా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. యూరియా సరఫరా విషయంలో రైతులు ఇబ్బందిచూడాలని ఆయన అదే సార్లు జారీ చేశారు.

# డాక్టర్స్ కాలనీలో వినాయక చవితి ఉత్సవాలకు సిద్ధం చేస్తున్న మండపం





**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని డాక్టర్స్ కాలనీలో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకునేందుకుగాను వినాయక చవితి మండపాన్ని సిద్ధం చేస్తున్నారు. వినాయక విగ్రహాన్నీ పెట్టేందుకు మండపాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధం చేస్తున్నారు. మండపంలో వినాయక విగ్రహాన్ని తెచ్చి వారం రోజులు పాటు వినాయక పూజలు వ్రతాలు చేసి, ఘనంగా నిమజ్జనం నిర్వహించేందుకు కాలనీ వాసులు సిద్ధపడుతున్నారు. ఈ మేరకు కాలనీలోని మండపం వద్ద రోడ్లను శుభ్రంచేసి ముస్తాబు చేసేందుకు కమిటీ సభ్యులు ముందుకొచ్చి మండపమును నిర్మించారు. కాలనీలోని కుటుంబ సభ్యులు ఐకమత్యంతో ముందుకు కలగడం శుభ సూచకం .

# నేత్రాలను జాగ్రత్తగా కాపాడుకోవాలి



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :**
స్థానిక చల్లావారి పాలెం గ్రామంలో శంకర కంటి ఆసుపత్రి (పెదకాకాని ) వారి సౌజన్యంతో గుంటూరు తెల్లాకుల జాలయ్య పోలిశెట్టి సోమసుందరం (టీజేపీఎస్) కళాశాల జాతీయ సేవా పథకం, చల్లా వారిపాలెం గ్రామ పంచాయితి వారి నిర్వహణలో ఆదివారం గ్రామ ప్రజలందరికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచ్ ఆరుదల సాంబశివరావు మాట్లాడుతూ... గ్రామ ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఈ ఉచిత నేత్ర శిబిరం ఏర్పాటు చేయటం జరిగిందని, ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకుని నేత్రాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధిగా విచ్చేసిన టి జె పి యస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి మాట్లాడుతూ... సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని ప్రతి ఒక్కరూ కూడా నేత్రాలను జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు. శంకర నేత్రాలయ డాక్టర్ ఏ వి ప్రియాంక మాట్లాడుతూ... శంకర నేత్రాలయం సేవలను అందరూ వినియోగించుకోవాలని, ఆపరేషన్ అవసరం ఉన్నటువంటి వాళ్ళకి ఆరోగ్య శ్రీ కార్డ్ లేదా ఆధార్ కార్డ్ ద్వారా ఉచితం గా ఆపరేషన్ చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమం లో సచివాలయం సెక్రటరీ ఆళ్ల సత్యానంద్, గుంటూరు జిల్లా జాతీయ సేవా పథకం నోడల్ అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్, శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది మరియు యన్ యస్ యస్ వాలెంటర్స్ పాల్గొన్నారు.

# టిట్కో ఇళ్ల ప్రజలకు తోడుగా నరసరావుపేట రూరల్ పోలీసులు

**– రూరల్ సీఐ రామకృష్ణ**



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :**
నరసరావుపేట శివారులోని టిట్కో ఇళ్ల వద్ద జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శనివారం రాత్రి నరసరావుపేట రూరల్ పోలీసులు పల్లెనిద్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ రామకృష్ణ మాట్లాడుతూ కాలనీలో ఉన్న సమస్యలను గుర్తించి త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రివేళలు అనుమానాస్పద వ్యక్తులను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ఇంటి వద్ద భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కిషోర్, పోలీస్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

# పాత్రికేయులకు ఇళ్ళ స్థలాలు, అక్రిడేషన్‌లు, ఆరోగ్య బీమా కార్డులివ్వాలి

**– వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణాంజనేయులు, రాష్ట్ర అధ్యక్షులు శివరాజేషు**
**– ఏపీజేఎఫ్ జిల్లా నూతన కమిటీ అధ్యక్షులుగా రంగారావు**




**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :** పాత్రికేయ రంగంలో ఉన్న ప్రతి ఒక్కరికీ అక్రిడేషన్ అందే విధంగా, అక్రిడేషన్ ఉన్నాలేకున్నా పాత్రికేయులు అందరికీ ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, పాత్రికేయులు అందరికీ ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కృష్ణాంజనేయులు, రాష్ట్ర అధ్యక్షులు శివరాజేషు అన్నారు. ఏపి ఎన్‌జిఓస్ హాల్ లో ఏపిజెఎఫ్ గుంటూరు జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతరం జరిగినఏపిజెఎఫ్ సర్వసభ్య సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చ చేయడమైనది. ప్రారంభోపన్యాసకులు, వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కృష్ణాంజనేయులు మాట్లాడుతూ ఏపిజెఎఫ్ వ్యవస్తాపక లక్ష్యాలు, సాధించిన విజయాలు మరొకమారు గుర్తు చేశారు. రాష్ట్ర అధ్యక్షులు శివరాజేషు వివరిస్తూ గత ప్రభుత్వ హయాములో పాత్రికేయులకు యిబ్బంది కలిగించే విధంగా ఉన్న పాత జి.ఓ. ను రద్దుచేసి కొత్త విధి విధానాల రూపకల్పనతో విడుదలైన జి.ఓ. ఎం ఎస్.నెంబర్:84, తేదీ 19.08.2025 పై మరింత చర్చ జరగాలనిప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. పాత్రికేయులకు వర్తించే యాక్సిడెంటల్ బెనిఫిట్స్ సహజ మరణానికి కూడా వర్తింపజేయడం ప్రస్తుత పరిస్తితుల్లో అత్యంత అవసరమని, యిటువంటి మౌలికమైన సమస్యలపై తమ అవిశ్రాంత పోరాటం కొనసాగుతుందని ఘంటాపథంగా ఉద్ఘాటించారు. కొనసాగింపుగా కొందరు పాత్రికేయులు కోవిడ్ సమయంలో రద్దుచేసిన రైల్వే రాయితీల గురించి ప్రస్తావించగా ఆ సమస్యకూడా తమ దృష్టిలో ఉందని, తమ పోరాటంలో అదికూడా ఒక అంశమని స్పష్టపరిచారు. తదనంతరం పరిశీలకులుగా హాజరైన రాష్ట్ర కమిటీ నాయకుల సమక్షంలో సభ్యుల హర్షధ్వానాల మధ్య గుంటూరు జిల్లా కమిటీని సభ్యులను ఎంపిక చేశారు. సి. హెచ్. రంగారావుని, జిల్లా అధ్యక్షులు గానూ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, తూనుగుంట్ల శ్రీనివాసరావు జిల్లా కోశాధికారితో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకొని, ప్రకటించడంతో ఆనంద సందోహాల మధ్య కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది.

# పల్నాడు జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులుగా నడికుడి వెంకటేశ్వరావు



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణంలోని ఆర్. అండ్. బి బంగ్లా నందు ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పారేళ్ళ బసవేశ్వరావు, ప్రధాన కార్యదర్శి బెజవాడ అదిశేషయ్య, చిత్తూరు హైపవర్ కమిటీ సభ్యులు కంచర్ల దేవరాజు ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులుగా నడికుడి వెంకటేశ్వరావు ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ పారేళ్ళ బసవేశ్వరావు, ప్రధాన కార్యదర్శి బెజవాడ అదిశేషయ్య మాట్లాడుతూ, పల్నాడు ప్రాంతంలో కుమ్మర్లు చాలా వెనుకబడి ఉన్నారని వారిని సామజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో కుమ్మర శాలివాహన సంఘంలో పనిచేసిన వ్యక్తి, కులస్తులతో ఉన్న అపార సత్సంబంధాలు కలిగిన వ్యక్తి నడికుడి వెంకటేశ్వరావు ను ఈ జిల్లాకి అధ్యక్షులుగా చేస్తే బాగుంటుందనే ఆలోచనతో జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరిగిందని అన్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పార్లమెంట్లలో, జిల్లాల్లో, నియోజకవర్గలలో, మండలాల్లో పూర్తిస్తాయి కమిటీలు వేస్తూ కుమ్మర్ల సమస్యలపై పోరాతూ కుమ్మర్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నడికుడి వెంకటేశ్వరావు మాట్లాడుతూ, నన్ను నమ్మి పల్నాడు జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం కు అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు తుగ్గలి నాగేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ పారేళ్ళ బసవేశ్వరావు, ప్రధాన కార్యదర్శి బెజవాడ అదిశేషయ్య కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నాను అన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, పల్నాడు జిల్లాలో ఉన్న ఏడు నియోజక వర్గాలు తిరిగి కుమ్మర్ల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గలలో, మండలాల్లో పూర్తిస్తాయి కమిటీలు వేసి పల్నాడు జిల్లా కుమ్మర్ల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి కుమ్మర్ల ఐక్యతను చాటుతనని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు ఇందుర్తి వెంకట శివన్నారాయణ, ప్రధాన కార్యదర్శి పిడతల నాగమల్లేశ్వరరావు, కార్యనిర్వాహన కార్యదర్శి బాపనపల్లి శివరాం, కోటప్పకొండ శాలివాహన సత్రం అధ్యక్షులు దొంతుల రంగయ్య, ప్రధాన కార్యదర్శి నవులూరి యలమంద, పిడుగురాళ్ల పట్టణ శ్రీ వెంకటేశ్వర సాయి శాలివాహన కుమ్మర్ల సంఘం పెద్దలు,ఏడు నియోజకవర్గాల, మండలాల, గ్రామాల నుంచి కుమ్మర శాలివాహన సంఘం పెద్దలు, నాయకులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రత్తిపాడు: మేజర్ న్యూస్ :**
దాతల సహకారంతో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని నాట్స్ మాజీ అధ్యక్షులు నూతి బాపయ్య చౌదరి తండ్రి నూతి సుబ్బారావు అన్నారు. ఆదివారం ఉదయం అప్నా పెదనందిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వికాస్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో నిర్వహించిన వైద్య శిబిరాన్ని నూతి సుబ్బారావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వైద్యులు సూచించిన విధంగా మంచి ఆహారం తీసుకోవాలని చెప్పారు. గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు వైద్యులను సంప్రదించి వారు సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో వికాస్ హాస్పిటల్ వైద్యులు వాస్కులర్ సర్జన్ డాక్టర్ సురేంద్ర నాగులపాటి, కార్డియాలాజిస్ట్ డాక్టర్ బి నాగరాజు, అనాస్తాయాలజిస్ట్ డాక్టర్ కనకదుర్గ, అప్నా అసోసియేషన్ సభ్యులు రావి శివరామ కృష్ణయ్య, దివ్వి నాగరాజు, మక్కెన జవహర్ రాణి, బండి నాగేశ్వరరావు, గుంటుపల్లి అప్పారావు, గేరా మోహన్ రావు, జె సుబ్బారావు, ఎమ్ మోహనరావు, హాస్పిటల్ సిబ్బంది, పాఠశాల స్కౌట్ విద్యార్థులు, పాఠశాల పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రంగా విగ్రహాన్ని అపవిత్రం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**– కాపు సంఘం నేతలు**
**– రంగా విగ్రహానికి పాలాభిషేకం**

**మంగళగిరి, మేజర్ న్యూస్:**
కైకలూరు నియోజకవర్గం కలదిండి మండలం సానా రుద్రవరం గ్రామంలో కొందరు దుండగులు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని అపవిత్రం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నాయకులు చందు సాంబశివరావు కోరారు. మంగళగిరిలోని నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ఉన్న రంగా విగ్రహానికి నాయకులు ఆదివారం మధ్యాహ్నం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చందు సాంబశివరావు మాట్లాడుతూ, సానా రుద్రవరం గ్రామంలో రంగా విగ్రహానికి పేడ కొట్టి అపవిత్రం చేశారని ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా రంగా విగ్రహాలకు పాలాభిషేకాలు జరుగుతున్నాయని తెలిపారు. అందులో భాగంగా మంగళగిరిలోను కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే నిందితులను శిక్షించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇవ్వటం సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. కాపు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తిరుమల శెట్టి కొండలరావు మాట్లాడుతూ, రంగా విగ్రహాన్ని అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఏ రాజకీయ పార్టీ నేత విగ్రహం అయినా ఈ తరహా దుశ్చర్యలకు పాల్పడటం సరికాదని తెలిపారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు జారీ చేశారని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పలువురు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.



# అభాగ్యులను ఆదుకునే సేవా సంస్థలను ప్రోత్సహించాలి

## నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలు వెల్లడి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** సమాజంలో అనాధలను, అభాగ్యులను, మానసిక వికలాంగులను ఆదుకుంటున్న కార్మెల్ సేవా సదన్ లాంటి సంస్థలను ప్రోత్సహించడం మనందరి కర్తవ్యమని నరసరావుపేట లోక్ సభ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. ఈనెల 24వ తేదీ ఆదివారం ఉదయం గుంటూరులోని గోరంట్ల వద్ద గల కార్మెల్ సేవా సదన్ ప్రాంగణంలో జరిగిన ప్రహరీ గోడ ప్రారంభోత్సవం మరియు సేవా సంస్థల ఆత్మీయ సమ్మేళనాన్ని లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రారంభించి ప్రసంగించారు. సభకు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రసంగిస్తూ కార్మెల్ సేవా సదన్ వ్యవస్థాపకులు జాక్ క్లమాకస్(గోతాల స్వామి) గత మూడు దశాబ్దాలుగా పొన్నూరు పట్టణంలో 300 మంది మానసిక వికలాంగులైన మహిళలకు, గుంటూరులోని గోరంట్ల వద్ద 75 మంది మానసిక వికలాంగులైన పురుషులకు ఉచితంగా భోజన, వసతిలతో పాటు సేవలను అందించడం వారి నిస్వార్ధ సేవా తత్పరతకు నిదర్శనమన్నారు. భారతదేశం ప్రపంచ స్థూల జాతీయోత్పత్తి లో 3వ స్థానానికి చేరుకోబోతుందని, మరోవైపు ఆర్థిక అసమానతలు, పేదరికం కొనసాగుతున్నాయని, వీటిని తొలగించేందుకు ప్రభుత్వాలతో పాటు సేవా కార్యక్రమాలను నిస్వార్ధంగా నిర్వహిస్తున్న సేవా సంస్థలకు సంపూర్ణ తోడ్పాటును అందిస్తానని తెలిపారు. ప్రముఖ సేవా తత్పరులు డాక్టర్ బొమ్మిడాల కృష్ణమూర్తి మాట్లాడుతూ అమెరికాలో స్థాపించిన రెడ్ క్రాస్ ప్రపంచ వ్యాప్తంగా సేవలను అందిస్తుందని, నైటింగేల్ సేవలు నర్సింగ్ సేవలు బలోపేతం అయ్యేందుకు తోడ్పడిందని, మదర్ తెరిస్సా కృషి బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతిగా వెలిగించిందని, కుగ్లర్ ఆసుపత్రి గుంటూరు



జిల్లాలో లక్షలాది పేద రోగులకు వైద్య సేవలను అందించిందని సేవా రంగాల చారిత్రిక విషయాలను సోదాహరణంగా విచారించారు. కేరళలో జన్మించిన జాక్ క్లమాకస్ కార్మెల్ సేవా సదన్ ను స్థాపించి దాదాపు 400 మంది మానసిక వికలాంగులకు అండగా నిలిచారన్నారు. గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ శర్వాణి రెడీమిక్స్ అధినేత పెద్దిరెడ్డి గోపాల్ రెడ్డి కార్మెల్ సేవా సదన్ ప్రహరీ గోడ నిర్మాణానికి దాదాపు పది లక్షలు రూపాయలు వెచ్చించడం హర్షణీయమన్నారు. కార్మెల్ సేవా సదన్ చేస్తున్న కృషి అభినందనీయమని, సేవా సంస్థలకు గుంటూరు నగర పాలక సంస్థ సంపూర్ణ తోడ్పాటును అందిస్తుందని ప్రకటించారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ గుంటూరు నగరంలో దాదాపు 25 సేవా సంస్థలు బహుముఖ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయని, వీటన్నింటినీ కలిపి ఐక్యంగా కృషి చేస్తే మరిన్ని సత్ఫలితాలు వస్తాయన్నారు. నేటి రాజకీయాల్లో లావు శ్రీకృష్ణదేవరాయలు లాంటి నిజాయితీపరులు, అభివృద్ధిని కాంక్షించే వారు అరుదుగా ఉన్నారని, వీరి సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ శాసనమండలి సభ్యులు కె.ఎస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ గుంటూరు నగరంలో డా॥ బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి చేస్తున్న సేవలు అద్వితీయమని, వారిని ఆదర్శంగా తీసుకొని గుంటూరు నగరంలో ఉన్న ధనవంతులు దాతృత్వాన్ని ప్రదర్శించుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి పల్నాడు ప్రాంతంలో శ్రీకృష్ణదేవరాయలు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. శర్వాణి ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గోపాల్ రెడ్డి ప్రసంగిస్తూ కార్మెల్ సేవా సదన్ ప్రహరీ గోడ నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించడం గర్వకారణంగా ఉందన్నారు. గుంటూరు నగరంలో బహుముఖ సేవలందిస్తున్న సేవా సంస్థలకు శర్వాణి ఇండస్ట్రీస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.కార్మెల్ సేవా సదన్ వ్యవస్థాపకులు జాక్ క్లమాకస్(గోతాల స్వామి) ప్రసంగిస్తూ కార్మెల్ సేవా సదన్ కు దాదాపు 16 లక్షల రూపాయలు వెచ్చించి ప్రహరీ గోడను నిర్మించిన దాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అభాగ్యులను ఆదుకోవడం మరింత సంతృప్తిని, ఆనందాన్ని ఇస్తుందని వివరించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్ మాట్లాడుతూ గత మూడేళ్లగా గుంటూరు నగరంలో సంస్థ చేపడుతున్న బహుముఖ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అమ్మానాన్న చారిటబుల్ ట్రస్ట్, కోవిడ్ ఫైటర్స్, రుద్రా చారిటబుల్ ట్రస్ట్, కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్, నేస్తం ఫౌండేషన్, రేట్ పేయర్స్ అసోసియేషన్, అభినందన ఫౌండేషన్, చైల్డ్ హార్ట్ ఫౌండేషన్, స్టూడెంట్ యూనియన్ ఫర్ నేషన్, హ్యాపీ కేర్ ఓల్డ్ ఏజ్ హోమ్, బహుజన మహాసభ కేంద్రం, మాతృదేవోభవ సంస్థల ప్రతి విధులను ఘనంగా సత్కరించి, వారి సేవలను కొనియాడారు.

# సీఎంఆర్ఎఫ్ ఆరోగ్యప్రదాయిని : తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

సీఎంఆర్ఎఫ్ ఆరోగ్యప్రదాయిని అని, గుంటూరు నియోజకవర్గ ప్రజల ఆరోగ్యానికి రక్షగా నిలుస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఆదివారం ముగ్గురు లబ్ధిదారులకు రూ.5 లక్షలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే నసీర్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి సీఎం చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో ఏ ఒక్కరూ ఇబ్బంది



పడకుండా నిధులు అందిస్తున్నామని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అనారోగ్య సమస్యలు వచ్చినా ఆదుకుంటున్నామని చెప్పారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో ఏడాది కాలంలో దాతలు, ప్రభుత్వ సహకారంతో అధునాతన వైద్య పరికరాలు సమకూర్చామని తెలిపారు. వివిధ విభాగాల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి, పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేస్తున్నామని అన్నారు.



# మట్టి వినాయకులనే వాడండి

**పెదకూరపాడు (మేజర్ న్యూస్) :** వినాయకుని విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు విష పదార్థాల వినియోగం వల్ల జల వనరులు కాలుష్యానికి గురవుతున్నాయని మట్టి వినాయకులను పూజించాలని జిల్లా ఉత్తమ సేవా అవార్డు గ్రహీత,జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు అన్నారు.నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులోని జన చైతన్య సమితి స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ఆదివారం మట్టి వినాయక ప్రతిమల పంపిణీని సంస్థ ప్రతినిధులు ప్రారంభించారు.ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి పౌరునిపై ఉందన్నారు. ఈనెల 26వ తేదీ సాయంత్రం స్థానిక కచేరి సెంటర్లో వినాయకుని ప్రతిమలను పంపిణీ చేస్తామన్నారు.75 తాళ్లూరు మాజీ ఎంపీటీసీ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల ఎన్నో అనర్థాలు సంభవిస్తాయన్నారు.జన చైతన్య సమితి నిర్వాహకులు షేక్ లియాకత్ అలీ మాట్లాడుతూ మన చెరువులు,జల వనరులకు నష్టం కలిగించే వ్యర్థ పదార్థాల వినియోగాన్ని తగ్గించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఒంటిపులి అంకమ్మరావు,బెజ్జం నాగేశ్వరరావు,బొంత బుజ్జిబాబు, గుత్తికొండ శ్రీపాద వల్లభ రామకోటిరెడ్డి,మాచర్ల జకరయ్య తదితరులు పాల్గొన్నారు.అనంతరం వినాయకుని ప్రతిమలను పంపిణీ చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌కు చిరంజీవి రూ.కోటి విరాళం

### చంద్రబాబుకు చెక్ అందజేత



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రముఖ సినీనటి, మెగాస్టార్ చిరంజీవి ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్‌కి రూ.కోటి విరాళం.. విరాళం అందజేశారు. సీఎం చంద్రబాబును కలిసి చెక్ అందించిన చిరంజీవి అందజేశారు. శనివారం చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు అందజేశారు. 70వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ చెక్ అందజేస్తున్నట్లు చెప్పాడు.

# వైరస్‌లను కనుగొనడం ఎలా..!!

(మొదటి పేజీ తరువాయి)

**5. నోరో వైరస్ :**

విరేచనాలు , వాంతులు , కడుపు నొప్పి , జ్వరం , తలనొప్పి , నీరసం . పైవన్నీ వైరల్ జ్వరాలే. వైరస్ ను చంపే మందు లేదు . కేవలం రోగ లక్షణ చికిత్స .. అంటే ఒళ్ళు నొప్పులు తగ్గేందుకు .. జ్వరం తగ్గేందుకు .. ఇలా అన్న మాట. వైరస్ ను చంపాల్సింది మన ఇమ్యూనిటీ వ్యవస్థే .కింది చర్యలు అవసరం. పెద్దలు ఏడు గంటలకు తక్కువ కాకుండా , పిలల్లు ఎనిమిది గంటలు తక్కువ కాకుండా నిద్ర. నడక, సైక్లింగ్, జిమ్, యోగ .. ఇలా ఏదో ఒక వ్యాయామం ట కాయ కష్టం చేయని వారు.

**పిండి పదార్థాలు :**

అంటే బియ్యంతో గోధుమలతో చేసినవి తగ్గించి , కాయగూరలు , ఆకుకూరలు పళ్ళు , నట్స్ , ప్రోటీన్ ఆహారం . పెద్దలు నాలుగు లీటర్ల నీరు.. పిల్లలు వయసు బట్టి రెండు దాక.

**మానసిక ఒత్తడికి దూరంగా..**

శరీరంలో తగినంత డి విటమిన్ .. ఎండ , సి విటమిన్ పుల్లటి పళ్ళు. ఆహారం లో తగినంత అల్లం, వెల్లుల్లి పసుపు, ఒమేగా – త్రీ ఫాటీ ఆసిడ్స్ ట అవిసె గింజెలు , లేదా సముద్రం చేపలు , వాల్ నట్స్ఈ జింక్ ట ఎండు ద్రాక్ష ఈ

**గుర్తు పెట్టుకోండి :**

వైరస్‌కు యాంటీబయాటిక్ పని చెయ్యదు. అనవసరంగా తీసుకుంటే హాని కలుగుతుంది. డెంగ్యూ అని అనుమానముంటే లేత బొప్పాయి ఆకుల రసం తీసుకోవాలి. ప్రోగ్రామింగ్ సంగతి ఏంటో గానీ .. ఈ పోస్ట్ పెడుతుంటే .. "ఎన్ని బుజ్జి వైరస్ లో.. నాకు రాదెందుకు ?" అనిపిస్తోంది. జోక్ పిచ్చిగా ఉందేమో కానీ ... సీరియస్ సమాధానం .. నేను రెగ్యులర్ గా వ్యాయామం చెయ్యడం .. పైన చెప్పిన అన్నీ .. నో స్ట్రెస్ .. సరైన ఆహారం, నీరు కారణం.

# అమలాపురం పార్లమెంటరీ పరిశీలకునిగా జీవీ ఆంజనేయులు

(మొదటి పేజీ తరువాయి)

రాంగోపాల్ రెడ్డి, కుడిపూడి సత్తిబాబు

5. అనకాపల్లి – ఏలూరి సాంబశివరావు, పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, దేగల ప్రభాకర్, 6. కాకినాడ – కింజరాపు అచ్చెన్నాయుడు, అరిమిల్లి రాధాకృష్ణ, ప్రణవ్ గోపాల్, 7. అమలాపురం – కొల్లు రవీంద్ర, జి.వి. అంజనేయులు, గొట్టిముక్కల రాఘురామరాజు, 8. రాజమండ్రి – పత్తిపాటి పుల్లారావు, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కొలుసు పార్ధసారధి, 9. నర్సాపురం – పొంగూరు నారాయణ, నుకసాని బాలాజీ, అనిమిని రవి నాయుడు, 10. ఎలూరు – గొట్టిపాటి రవి, బుద్దా నాగ జగదీష్, ఎం.ఎస్. రాజు, 11. మచిలీపట్నం–కాల్వ శ్రీనివాసులు, దామచర్ల సత్యనారాయణ, పీల గోవింద సత్యనారాయణ, 12. విజయవాడ – పయ్యావుల కేశవ్, బి.టి. నాయుడు, పొలం రెడ్డి దినేష్ రెడ్డి, 13. గుంటూరు – ఎన్ఎమ్‌డీ ఫరూక్, మద్దిపాటి వెంకట్రాజు, కిమిడి నాగార్జున, 14. నరసరావుపేట – జ్యోతుల నెహ్రూ, కొనకళ్ళ నారాయణ, మండలపు రవి, 15. బాపట్ల – పంచుమర్తి అనురాధ, వీరంకి వెంకటగురుమూర్తి, మన్నే సుబ్బారెడ్డి, 16. ఒంగోలు – గుమ్మడి సంధ్యారాణి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కనపర్తి శ్రీనివాస్, 17. నెల్లూరు – ఆనగాని సత్య ప్రసాద్, పులివర్తి వెంకట మణి ప్రసాద్, దూండి రాకేష్, 18. తిరుపతి – మంతెన రామరాజు, ఎస్. సవిత, బుచ్చి రామ్ ప్రసాద్, 19. రాజంపేట – ఆనంరామనారాయణరెడ్డి, గన్ని వీరాంజనేయులు, వై. నాగేశ్వరరావు యాదవ్, 20. చిత్తూరు – బి.సి. జనార్ధనరెడ్డి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, పిల్లి మణిక్యాల రావు, 21. నంద్యాల – సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోవెలమూడి నాని, పూల నాగరాజు, 22. కర్నూలు – నక్క ఆనందబాబు, బి.కె. పార్ధసారథి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, 23. కడప – బీద రవిచంద్ర, బి.వి. జయనాగేశ్వరరెడ్డి, నాదెండ్ల బ్రహ్మం చౌదరి, 24. అనంతపురం – ఎన్. అమర్నాథ్ రెడ్డి, డా. డోలా బాల వీరాంజనేయస్వామి, మద్దిపట్ల సూర్యప్రకాశ్, 25. హిందూపురం – దేవినేని ఉమామహేశ్వరరావు, టి.జి. భారత్, మారెడ్డి శ్రీనివాసరెడ్డి.

24 తేదీ సమావేశం జరిగే పార్లమెంట్ లు అనకాపల్లి, నర్సాపురం, ఏలూరు, మచలిపట్నం, విజయవాడ, గుంటూరు. నరసరావుపేట. ఒంగోలు. 25 తేదీన మీటింగ్ జరిగే పార్లమెంట్ లు అరకు. కాకినాడ. అమలాపురం, బాపట్ల, రాజంపేట, చిత్తూరు, కడప. హిందూపూర్. 26 తేదీన మీటింగ్ జరిగే పార్లమెంట్ లు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం. రాజమండ్రి, నెల్లూరు, తిరుపతి, నంద్యాల, కర్నూలు, అనంతపురం.

# మాదక ద్రవ్యాల జోలికి వెళ్తే రౌడీషీట్ తెరుస్తాం

**– ఈస్ట్ డి.ఎస్.పి అబ్దుల్ అజీజ్**



**గుంటూరు క్రైమ్ మెజర్ న్యూస్ :** మాదక ద్రవ్యాల జోలికి వెళ్తే వారి పై రౌడీషీట్ తెరుస్తామని ఈస్ట్ డి.ఎస్.పి అబ్దుల్ అజీజ్ హెచ్చరించారు. కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయ్, డ్రగ్స్ సరఫరా చేసి అరెస్ట్ చేసిన ముద్దాయిలకు ఆదివారం ఈస్ట్ డిఎస్పి అబ్దుల్ అజీజ్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈస్ట్ డి.ఎస్.పి మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా చేసినా, సేవించిన, అమ్మినట్లు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ముద్దాయిలను హెచ్చరించారు. ముద్దాయిల పై పోలీసుల నిఘా ఉంటుందని, ప్రతి ఒక్కరు దృష్టిలో ఉంచుకొని వారం వారం స్టేషన్కు వచ్చి కనిపించి వెళ్లాలన్నారు. సత్ప్రవర్తన కలిగిన ముద్దాయిల ను గుర్తించి జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకు వెళ్లి వారిపై కేసులను తొలగించేలా ప్రయత్నం చేస్తామని ఈస్ట్ డి.ఎస్.పి అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. యువత మాదిక ద్రవ్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల పెట్టుకున్న ఆశలను నెరవేర్చే దిశగా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఈస్ట్ డి.ఎస్.పి తెలిపారు.

# పల్నాడుకు గుర్రం జాషువా జిల్లాగా పేరు పెట్టాలి

**– దళిత సేవాదళ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం**





**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా కు గుర్రం జాషువా జిల్లా అనే పేరు సాధనకు రౌండ్ టేబుల్ సమావేశాన్ని దళిత సేవా దళ్ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లూరి అమర్ నాథ్ అధ్యక్షతన ఆదివారం పిడుగురాళ్ల లో నిర్వహించారు. అంబేద్కర్ ప్రచార సేవా సమితి డేగల అబ్రహాం మాట్లాడుతూ, పల్నాడు జిల్లా కు జాషువా పల్నాడు జిల్లా గా చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా అని అన్నారు. దళిత మహాసభ పల్నాడు జిల్లా అధ్యక్షులు పిల్లి చిన్నారావు మాట్లాడుతూ, గత ప్రభుత్వం లో కూడా మేము ప్రభుత్వానికి అర్జీ ఇచ్చి ఉన్నాము కానీ వాళ్లు జాషువా పేరు పెట్టలేదని అన్నారు. మాజీ ఏ జి పి, జాషువా కళా సమితి అధ్యక్షులు బత్తులదాసు మాట్లాడుతూ, గుర్రం జాషువా జిల్లా పెట్టాలని దళితుల కోరిక అన్నారు. పల్నాడు బలహీనవర్గాల ఐక్యవేదిక అధ్యక్షులు నల్లబోతుల రాజు మాట్లాడుతూ, గబ్బిలం అనే రచన ద్వారా జాషువా ప్రజలను చైతన్యం చేసినారు అని అన్నారు. 85 శాతం ప్రజల ఆకాంక్ష పల్నాడు ను జాషువ జిల్లా చేయాలని అని అన్నారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పల్నాడు జిల్లా వైస్ చైర్మన్ బి. జీవరత్నం మాట్లాడుతూ, కవుల, మేధావుల అందరి కోరిక పల్నాడుకు జాషువా జిల్లా పెట్టాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు సంద్రపాటి. నాగేశ్వర రావు ఆయన పద్యాలతో కార్యక్రమానికి ఉత్తేజ పరిచారు. స్థానిక టీడీపీ 4వార్డు ఇంచార్జ్ వెంకట్రావు మాట్లాడుతూ, స్థానికి శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ద్వారా ప్రభుత్వానికి మా ఆకాంక్షలను తెలియ చేస్తామని అన్నారు. మాల మహానాడు పాశం శ్యామ్, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధ్యక్షులు జక్కుల కృష్ణ యాదవ్ మాట్లాడుతూ, పల్నాడు జిల్లా కు జాషువా పేరు పెట్టాలని ప్రజల కోరికని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సేవా దళ్ తాళ్లూరి సురేష్ చందు, మల్లెల.రాజేష్ తదిదరులు పాల్గొన్నారు.

# ఈశ్వర్ కళాశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం





**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :**

స్థానిక ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో నరసరావుపేట ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది కోసం ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ శిబిరాన్ని కొనాక్ డయాగ్నస్టిక్స్, గుంటూరు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఇందులో రక్తపోటు, షుగర్, హిమోగ్లోబిన్, గుండె సంబంధిత సమస్యలు, మూల ఆరోగ్య పరీక్షలు వంటి విభిన్న వైద్య పరీక్షలు నిర్వహించారు.వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది ప్రత్యేకంగా శిబిరానికి హాజరై పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తగిన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని లబ్ధి పొందారు.ప్రిన్సిపాల్ డా. జి. నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం విద్యా, వృత్తి అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే తమ ప్రతిభను మరింతగా ప్రదర్శించగలరు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు విద్యార్థుల్లో ఆరోగ్య జాగృతిని పెంచడమే కాక, సమాజంలో సేవా భావనను నింపుతాయి అని తెలిపారు.చైర్మన్ ఎస్.కె. మీరావలి మాట్లాడుతూ“ఈశ్వర్ కళాశాల ఎల్లప్పుడూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తోంది. విద్యతో పాటు ఆరోగ్య పరిరక్షణ కూడా అత్యంత ముఖ్యమైన అంశం. ఉచిత వైద్య శిబిరం ద్వారా విద్యార్థులు మరియు సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు అందించడం మా సంస్థ సమాజపట్ల ఉన్న బాధ్యతకు నిదర్శనం అని అన్నారు. మ్యానేజింగ్ డైరెక్టర్ డా. ఎస్.కె. మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యంగా భావించాలి. ఈశ్వర్ కళాశాల తరచుగా విద్యార్థుల శ్రేయస్సుకు తోడ్పడే కార్యక్రమాలను చేపడుతుంది. వైద్య శిబిరం వంటి సేవా కార్యక్రమాలు విద్యార్థులకు మాత్రమే కాకుండా స్థానిక సమాజానికి కూడా మేలు చేస్తాయి అని పేర్కొన్నారు. సెక్రటరీ కారస్పాండెంట్ ఎస్.కె. కరీం మొహిద్దిన్ మాట్లాడుతూ సమాజం ఎదగాలంటే విద్యతో పాటు ఆరోగ్య పరిరక్షణకూ ప్రాధాన్యత ఇవ్వాలి. ఇలాంటి వైద్య శిబిరాలు విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కలిగిస్తాయి. భవిష్యత్‌లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని మా సంకల్పం అని చెప్పారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.కె.నజీమా మాట్లాడుతూ వైద్యం ప్రతిఒక్కరి జీవితానికి అనుసంధానమై ఉంది. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవాలని విద్యార్థులు తెలుసుకోవాలి. ఈ శిబిరం ద్వారా పరీక్షలతో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అవసరమైన సూచనలు అందించబడటం చాలా ప్రయోజనకరం అని అన్నారు. ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమం విశేష స్పందన పొందింది. కళాశాల నిర్వాహకులు, అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొని దీన్ని విజయవంతం చేశారు.

# వ్యవసాయానికి ప్రభుత్వం సాయం అందించాలి

**తెనాలి, మేజర్ న్యూస్ :** వర్షాలు లేక కొన్నాళ్లు, అధిక వర్షాలతో మరికొన్నిసార్లు, ఎరువులు దొరకక ఒకవైపు ఇబ్బంది పడుతున్నామని అత్తోట యాదవపాలెం రైతులు ఆవేదన వెలిబుచ్చారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ములకా శివ సాంబిరెడ్డి రైతులతో కలిసి మూడోసారి ఎదబెట్టిన వరి పొలాలను పరిశీలించారు. సర్పంచ్ దేశబోయిన నాగ పుణేశ్వరరావు మాట్లాడుతూ తమ గ్రామంలో 1000 ఎకరాలు వరి పొలాలని రెండుసార్లు ఎద పెట్టామని చెప్పారు. వర్షాల కారణంగా ఇప్పుడు 100 ఎకరాలు మూడోసారి ఎద పెట్టాల్సింది వచ్చిందని పేర్కొన్నారు. వ్యవసాయం తప్ప మరొకటి చేతకాని రైతులకు ప్రభుత్వం సాయం అంతంతమాత్రంగానే ఉందని పేర్కొన్నారు. యూరియా, డి ఏ పి అందుబాటులో లేకపోవడంతో కృష్ణాజిల్లా వెళ్లి అధిక ధర పెట్టి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కుర్ర కోటేశ్వరరావు, దేశ బోయిన సోమయ్య, శ్రీనివాసరావులు మాట్లాడుతూ 2004 లో ధాన్యం బస్తా రూ. 1600 కి అమ్మినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎరువులు విత్తనాలు పురుగు మందులు డీజిల్ కూలి రేట్లు పెరిగి వ్యవసాయం గిట్టుబాటు కాకపోయినా ఇప్పుడు కూడా ధాన్యం



బస్తా రూ. 1600కే అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వెలిబుచ్చారు. శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మీద సబ్సిడీలు తగ్గించి వేస్తుంది. గతంలో బ్యాంకులు రైతులకు పంట రుణాలు బంగారం మీద రెండు రకాల రుణాలు ఇచ్చే వారు. కానీ ఇప్పుడు ఏదో ఒక రుణమే ఇవ్వటం వలన రైతాంగం వ్యవసాయం చేయడం కష్టం మారిందన్నారు. కౌలు రైతులకు బ్యాంకు రుణాలు అందటం గగనం అయిపోయిందని తెలిపారు. ఈ సమస్య మీద రైతాంగం కౌలు రైతులు ప్రభుత్వం మీద ఉద్యమించాలని కోరారు.

# మీ సమస్యల్ని తప్పక పరిశీలిస్తాం

**– ఐఎంఏ రాష్ట్ర బృందానికి హామీ ఇచ్చిన సీఎం చంద్రబాబు**

**గుంటూరు నగరపాలక సంస్థ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైద్య ఆరోగ్య రంగాలలో సేవల్ని మరింత విస్తృతపరచడంలోనూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలోనూ రాష్ట్ర ఐఎంఏ ఎల్లప్పుడు ప్రభుత్వంకుసహకరిస్తుందని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జి.నందకిషోర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి తెలిపారు . రాష్ట్రంలోని ఐఎంఏ లో 25 వేల మంది వైద్యులు ఉన్నారని, వైద్యుల ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి కి వివరించి, మే మో రాండంను అందజేశారు ముఖ్యంగా వైద్యులపై దాడుల విషయంలో ప్రస్తుతం ఉన్న చట్టంలో మరికొన్ని మార్పులు చేయాలని, ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ ల విషయంలో అగ్నిమాక శాఖ నిబంధనలను కొన్నింటిని సవరించాలని, అలానే 10 పడకల లోపు ఆసుపత్రుల విషయంలో మరిన్ని సడవింపులు అవసరమని, ఫైర్‌ఎన్ ఓసి రెన్యువల్ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పెట్టాలని ముఖ్యమంత్రికి వివరించారు .



ఐఎంఏ వైద్య బృందం వివరించిన సమస్యలన్నీ శ్రద్ధగా విన్న చంద్రబాబు నాయుడు సమస్యలన్నిటిని తప్పక పరిశీలించి సత్వర చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని డాక్టర్ నందకిషోర్ తెలిపారు . ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఐఎంఏ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు, డాక్టర్ ఎం జె సి నాయుడు,డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పాలక కమిటీ సభ్యులు డాక్టర్ ఎస్ సురేష్ తదితరులు ఉన్నారు.

# సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన ఎస్పీ

**– జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు**

**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :**





ఫిట్ ఇండియా కార్యక్రమంలో బాగంగా కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం వారి ఉత్తర్వుల ప్రకారం పోలీసు అధికారులు, సిబ్బంది కార్యక్రమాన్ని ప్రారంభించి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నుండి క్లాత్ టవర్, మల్లమ్మ సెంటర్, కోడెల శివప్రసాదరావు స్టేడియం, అయ్యప్ప స్వామి గుడి వరకు పల్నాడు బస్టాండ్ మీదుగా సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భముగా ఎస్పీ మాట్లాడుతూ నేటి వేగవంతమైన జీవన శైలిలో ప్రతిరోజూ మనం ఎక్కువగా ద్విచక్ర వాహనాలు మరియు కార్లలో ప్రయాణించడం ఒక అలవాటుగా మారింది ఆధునిక సౌకర్యాలతో జీవనం సాగిస్తున్నప్పటికీ, శారీరక చురుకుదనం లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, ఆరోగ్య వంతమైన జీవితాన్ని గడపడం ప్రస్తుత కాలంలో అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు సైకిల్ తొక్కడం ద్వారా శరీరానికి అవసరమైన వ్యాయామం లభిస్తుందని, ఇది గుండె సంబంధిత వ్యాధులు, ఊబకాయం, మధుమేహం వంటి అనేక రకాల సమస్యలను నివారించగలదని చెప్పారు జిమ్ కి వెళ్లడం కంటే సైక్లింగ్ మరింత సహజసిద్ధమైన వ్యాయామం. సైక్లింగ్ ద్వారా పర్యావరణానికి హాని కలగదు శరీరం చురుకుగా మారి మనసు సైతం ప్రశాంతంగా ఉంటుంది. అలాగే ప్రతిరోజూ కనీసం ఒక గంట సమయం ప్రత్యేకంగా కేటాయించి నడక, యోగా, లేదా ఇతర వ్యాయామాలు చేయడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, శరీరానికి ఉత్సాహం కలుగుతుందని ఎస్పీ తెలిపారు క్రమం తప్పకుండా సైక్లింగ్ చేయడం మరియు వ్యాయామం అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన శరీరం, సుస్థిరమైన మనసు, సంతోషకరమైన జీవనశైలిని పొందవచ్చని తెలిపారు అంతేకాకుండా, ప్రతి ఒక్కరూ తమ రోజువారీ జీవితంలో శారీరక వ్యాయామానికి కేటాయించాలని, అది వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాకుండా కుటుంబానికి మేలు చేస్తుందని తెలియజేసారు ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు, అడ్మిన్ ఎస్పి జె వి సంతోష్ ఏ.ఆర్ డిఎస్పి మహాత్మా గాంధీ రెడ్డి నరసరావు పేట ఒకటో పట్టణ సిఐ ఎం వి చరణ్ నరసరావు పేట రూరల్ సీఐ పి రామకృష్ణ నరసరావు పేట రెండవ పట్టణ సిఐ హైమా రావు వెల్ఫేర్ ఆర్.ఐ గోపీనాథ్ కృష్ణ అడ్మిన్ ఆర్ ఐ ఎం.రాజా ఆర్ ఐ యువరాజ్ పోలీస్ సిబ్బంది మరియు ఎన్ సి సి విద్యార్థులు పాల్గొన్నారు.

# అభాగ్యులను ఆదుకునే సేవా సంస్థలను ప్రోత్సహించాలి

**– లావు శ్రీకృష్ణదేవరాయలు, లోక్ సభ సభ్యులు**



**గుంటూరు నగరపాలక సంస్థ మేజర్ న్యూస్ :** సమాజంలో అనాథలను, అభాగ్యులను, మానసిక వికలాంగులను ఆదుకుంటున్న కార్మెల్ సేవా సదన్ లాంటి సంస్థలను ప్రోత్సహించడం మనందరి కర్తవ్యమని నరసరావుపేట లోక్ సభ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. ఈనెల 24వ తేదీ ఆదివారం ఉదయం గుంటూరులోని గోరంట్ల వద్ద గల కార్మెల్ సేవా సదన్ ప్రాంగణంలో జరిగిన ప్రహరీ గోడ ప్రారంభోత్సవం మరియు సేవా సంస్థల ఆత్మీయ సమ్మేళనాన్ని లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రారంభించి ప్రసంగించారు. సభకు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రసంగిస్తూ కార్మెల్ సేవా సదన్ వ్యవస్థాపకులు జాక్ క్లమాకస్(గోతాల స్వామి) గత మూడు దశాబ్దాలుగా పొన్నూరు పట్టణంలో 300 మంది మానసిక వికలాంగులైన మహిళలకు, గుంటూరులోని గోరంట్ల వద్ద 75 మంది మానసిక వికలాంగులైన పురుషులకు ఉచితంగా భోజన, వసతిలతో పాటు సేవలను అందించడం వారి నిస్వార్థ సేవా తత్పరతకు నిదర్శనమన్నారు. భారతదేశం ప్రపంచ స్థూల జాతీయోత్పత్తి లో 3వ స్థానానికి చేరుకోబోతుందని, మరోవైపు ఆర్థిక అసమానతలు, పేదరికం కొనసాగుతున్నాయని, వీటిని తొలగించేందుకు ప్రభుత్వాలతో పాటు సేవా కార్యక్రమాలను నిస్వార్థంగా నిర్వహిస్తున్న సేవా సంస్థలకు సంపూర్ణ తోడ్పాటును అందిస్తానని తెలిపారు. ప్రముఖ సేవా తత్పరులు డా. బొమ్మిడాల శ్రీ కృష్ణమూర్తి ప్రసంగిస్తూ ఆమెరికాలో స్థాపించిన రెడ్ క్రాస్ ప్రపంచ వ్యాప్తంగా సేవలను అందిస్తుందని, నైటింగేల్ సేవలు నర్సింగ్ సేవలు బలోపేతం అయ్యేందుకు తోడ్పడిందని, మదర్ తెరిస్సా కృషి బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతిగా వెలిగించిందని, కుగ్లర్ ఆసుపత్రి గుంటూరు జిల్లాలో లక్షలాది పేద రోగులకు వైద్య సేవలను అందించిందని సేవా రంగాల చారిత్రిక విషయాలను సోదాహరణంగా విచారించారు. కేరళలో జన్మించిన జాక్ క్లమాకస్ కార్మెల్ సేవా సదన్ ను స్థాపించి దాదాపు 400 మంది మానసిక వికలాంగులకు అండగా నిలిచారన్నారు. గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ శర్వాణి రెడీమిక్స్ అధినేత పెద్దిరెడ్డి గోపాల్ రెడ్డి కార్మెల్ సేవా సదన్ ప్రహరీ గోడ నిర్మాణానికి దాదాపు పది లక్షలు రూపాయలు వెచ్చించడం హర్షణీయమన్నారు. కార్మెల్ సేవా సదన్ చేస్తున్న కృషి అభినందనీయమని, సేవా సంస్థలకు గుంటూరు నగర పాలక సంస్థ సంపూర్ణ తోడ్పాటును అందిస్తుందని ప్రకటించారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ గుంటూరు నగరంలో దాదాపు 25 సేవా సంస్థలు బహుముఖ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయని, వీటన్నింటినీ కలిపి ఐక్యంగా కృషి చేస్తే మరిన్ని సత్ఫలితాలు వస్తాయన్నారు. నేటి రాజకీయాల్లో లావు శ్రీకృష్ణదేవరాయలు లాంటి నిజాయితీపరులు, అభివృద్ధిని కాంక్షించే వారు అరుదుగా ఉన్నారని, వీరి సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ శాసనమండలి సభ్యులు కె.ఎస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ గుంటూరు నగరంలో డా. బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి చేస్తున్న సేవలు అద్వితీయమని, వారిని ఆదర్శంగా తీసుకొని గుంటూరు నగరంలో ఉన్న ధనవంతులు దాతృత్వాన్ని ప్రదర్శించుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి పల్నాడు ప్రాంతంలో శ్రీకృష్ణదేవరాయలు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. శర్వాణి ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గోపాల్ రెడ్డి ప్రసంగిస్తూ కార్మెల్ సేవా సదన్ ప్రహరీ గోడ నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించడం గర్వకారణంగా ఉందన్నారు. గుంటూరు నగరంలో బహుముఖ సేవలందిస్తున్న సేవా సంస్థలకు శర్వాణి ఇండస్ట్రీస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్మెల్ సేవా సదన్ వ్యవస్థాపకులు జాక్ క్లమాకస్(గోతాల స్వామి) ప్రసంగిస్తూ కార్మెల్ సేవా సదన్ కు దాదాపు 16 లక్షల రూపాయలు వెచ్చించి ప్రహరీ గోడను నిర్మించిన దాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అభాగ్యులను ఆదుకోవడం మరింత సంతృప్తిని, ఆనందాన్ని ఇస్తుందని వివరించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్ మాట్లాడుతూ గత మూడేళ్లగా గుంటూరు నగరంలో సంస్థ చేపడుతున్న బహుముఖ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అమ్మానాన్న చారిటబుల్ ట్రస్ట్, కోవిడ్ ఫైటర్స్, రుద్రా చారిటబుల్ ట్రస్ట్, కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్, నేస్తం ఫౌండేషన్, రేట్ పేయర్స్ అసోసియేషన్, అభినందన ఫౌండేషన్, చైల్డ్ హార్ట్ ఫౌండేషన్, స్టూడెంట్ యూనియన్ ఫర్ నేషన్, హ్యాపీ కేర్ ఓల్డ్ ఏజ్ హెూమ్, బహుజన మహాసభ కేంద్రం, మాతృదేవోభవ సంస్థల ప్రతి విధులను ఘనంగా సత్కరించి, వారి సేవలను కొనియాడారు.

# సీఎంఆర్ఎఫ్ ఆరోగ్యప్రదాయిని

**– ముగ్గురికి రూ. 5 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు**
**– లబ్ధిదారులకు అందజేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



**గుంటూరు నగర ప్రతినిధి, మేజర్ న్యూస్ :**

సీఎంఆర్ఎఫ్ ఆరోగ్యప్రదాయిని అని, గుంటూరు నియోజకవర్గ ప్రజల ఆరోగ్యానికి రక్షగా నిలుస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. స్థానిక తూర్పు శాసనసభ్యుని కార్యాలయంలో ఆదివారం ముగ్గురు లబ్ధిదారులకు రూ. 5 లక్షలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే నసీర్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి సీఎం చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా నిధులు అందిస్తున్నామని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అనారోగ్య సమస్యలు వచ్చినా ఆదుకుంటున్నామని చెప్పారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో ఏడాది కాలంలో దాతలు, ప్రభుత్వ సహకారంతో అధునాతన వైద్య పరికరాలు సమకూర్చామని తెలిపారు. వివిధ విభాగాల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి, పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేస్తున్నామని అన్నారు.

# శ్యామరాజుపురంలో చర్చి పనులు - పునఃప్రారంభం

**దుర్గి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని శ్యామరాజుపురం గ్రామం నందు మధ్యలో ఆగిపోయిన చర్చి పనులను మౌలిక వసతులతో పాటు పునఃప్రారంభించి మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014–19లో తెలుగుదేశం పార్టీ పాలనలో శ్యామరాజుపురం గ్రామంనికి రెండు కోట్ల రూపాయలతో రహదారులు, త్రాగునీటి సదుపాయం, సత్రం, వాటర్ ట్యాంకులు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తు చేశారు. అదే సమయంలో ఈ చర్చి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేశామని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గారి చొరవతో మరో రూ. 10 లక్షల గ్రాంట్ కేటాయించినట్లు తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని, ఎన్టీఆర్ పింఛన్ రూ. 3000 నుంచి రూ. 4000కి పెంపు, వికలాంగులకు రూ. 6000, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ. 15,000 పింఛన్ అందజేస్తున్నట్లు వివరించారు. మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, రైతులకు అన్నదాత–సుఖీభవ పథకం ద్వారా రూ. 7000 జమ చేశామని, మహిళల కోసం స్త్రీ–శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు చెప్పారు. తల్లికి వందనం పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళల ఖాతాల్లో దాదాపు పది వేల కోట్లు జమ చేసి పండుగ వాతావరణం తీసుకొచ్చామని పేర్కొన్నార. వచ్చే 20 ఏళ్లపాటు కూటమి పార్టీలే అధికారంలో ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేసిన ఆయన, వైసీపీ చేస్తున్న



అసత్య ప్రచారాలను నమ్మొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. త్వరలోనే 18 సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు రూ. 1500 జమ చేయనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పులి హరి, బిజెపి నాయకులు వెలుదండి శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జ్ యాగంటి నరేష్, గ్రామ సర్పంచ్ తాటి రామారావు, బూత్ ఇంచార్జ్ బుజ్జి, గ్రామ టీడీపీ నాయకులు డాన్ శీను, తిక్కకొండలు, దుబ్బాకల ప్రసాద్, బాదం బాయ్, దుర్గారావు, రమేష్, లచ్చయ, సీతయ్య, గౌరీ, నాగేశ్వరరావు, పిన్నంశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భర్తను హత్య చేసిన ప్రియుడు సహకరించిన భార్య

**– నిందితులను అరెస్టు చేసిన నల్లపాడు పోలీసులు**

**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :**

వివాహేతర సంబంధాల మోజులో పడి జీవిత భాగస్వాములను అంతమొందిస్తున్న కేసులు రోజురోజుకు పెరుగుతున్న క్రమంలో తాజాగా భర్తను భార్య సహకారంతో ప్రియుడు అంతం అందించిన సంఘటన నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంటూరు రూరల్ మండలం, మేరీ ప్రియనగర్ కు చెందిన మృతుడు మున్నంగి ప్రదీప్ (43) భార్య మరియమ్మ, పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామానికి చెందిన యాదాల సాంబశివరావులతో అక్రమ సంబంధం పెట్టుకుంది. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న భర్త తన భార్యను పలుమార్లు మందలించాడని, అయినా ప్రవర్తనలో మార్పు రాలేదు. ఈ విషయంలో భర్త అడ్డు తగులుతున్నాడని, ఏ విధంగా నేను అడ్డుతప్పించుకోవాలనే ఆలోచనతో ప్రియుడితో పథకం పొందినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే మృతునితో, ప్రియుడు స్నేహపూర్వకంగా మద్యం తాగుదామని ఆటోలు తీసుకువెళ్లి మార్గమధ్యంలో ఇద్దరు కలిసి మద్యం తాగినట్లు తెలిపారు. అనంతరం బొల్లాపల్లి మండలం నెహ్రూ నగర్ తండా మార్గంలో గల మట్టి రోడ్డు వద్దకు తీసుకెళ్లి హత్య చేసినట్లు తెలిపారు. మృతుని తల్లి మున్నంగి రెజినా ఫిర్యాదు మేరకు శనివారం సాయంత్రం నిందితులను అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఈ కేసును కేవలం 14 గంటల్లోనే చేదించి నిందితులను అరెస్ట్ చేసిన గుంటూరు సౌత్ డిఎస్పి భానోదయ, నల్లపాడు ఎస్సై రామకృష్ణ, వారి బృందం హెడ్ కానిస్టేబుల్ యానాది, కానిస్టేబుల్ మస్తాన్, బిక్షా నాయక్ లను జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ అభినందించారు.

# మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో ఆంధ్రరత్న ఎత్తిపోతలకు మరమ్మతులు

**– 3600ఎకరాలకు పుష్కలంగా సాగునీరు**
**– హర్షం వ్యక్తం చేస్తోన్న అన్నదాతలు**
**– మంత్రి లోకేష్ కు రైతన్నల కృతజ్ఞతలు**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

మంగళగిరి శాసన సభ్యులు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ సొంత నిధులతో తాడేపల్లి మండలం కుంచనపల్లి ఆంధ్రరత్న ఎత్తిపోతల పథకం పునర్జీవం సంతరించుకుంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఈ పథకాన్ని పట్టించుకోలేదు. దీంతో మోటార్లు పనిచేయక సాగునీరు సమృద్ధిగా విడుదల కాలేదు. ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. గత ఐదేళ్లుగా ఎత్తిపోతలను గాలికి వదిలేసిన గత వైకాపా ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. ఆ సమయంలోనే పంట కాలువను మురుగు కాలువగా మార్చేసింది.





ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే ఈ సమస్యపై మంత్రి లోకేష్ దృష్టిసారించారు. దీంతో ఈ ఏడాది ఆగస్టులో రైతులకు సాగునీటిని అందించాలని సంకల్పించారు. తీరా చూస్తే మోటార్లు పనిచేయకపోవడం, పంపింగ్ చేసే భారీ నీటి గొట్టాలు తుప్పుపట్టి శిథిల దశకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ తన సొంత నిధులతో 150హెచ్పీ మోటార్లకు మరమ్మతులు చేయించడంతో పాటు నూతన పైపులు ఏర్పాటు చేయించారు. ఫలితంగా తాడేపల్లి మండలం కుంచనపల్లి, ప్రాతూరు,గుండిమెడ, చిర్రావూరు. మంగళగిరి మండలం నూతక్కి, రామచంద్రపురం గ్రామాల పరిధిలో సుమారు 3600 ఎకరాలకు ఈ ఏడాది సమృద్ధిగా సాగునీరు విడుదల చేయనున్నారు. దీంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో వినాయక చవితి జరుపుకోవాలి

**– చట్టానికి విరుద్ధంగా వ్యతిరేక కార్యకలాపాలు చేస్తే శిక్ష తప్పదు**
**– గురజాల డిఎస్పి జగదీష్**
**– డీజేలకు అనుమతి లేదు**



**గురజాల మేజర్ న్యూస్ :**

భక్తి శ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో వినాయక చవితి పండుగను , నియోజకవర్గంలో జరుపుకోవాలని గురజాల డిఎస్పి జగదీష్ తెలిపారు. గురజాల డీఎస్పీ కార్యాలయం నందు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ, వినాయక చవితి పండుగ సందర్భంగా ఈ సంవత్సరం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా గణేష్ ఉత్సవ్ డాట్ నెట్ అనే వెబ్ సైట్ ని ప్రారంభించామని తెలిపారు. వినాయకుడి విగ్రహాలు పెట్టుకునే వాళ్ళు వెబ్సైట్ లో కి వెళ్లి రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా సూచించారు. ఫైర్ మరియు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నుండి అనుమతి తప్పనిసరి ఉండాలి, డీజే కి అనుమతి లేదని స్పష్టం చేశారు. నిబంధనలకి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడే విధంగా మట్టి విగ్రహాలని ప్రోత్సహించాలని కోరారు.

# కామ్రేడ్ సలీమున్‌కు పిడిఎం ఘన నివాళులు



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :**
పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం జూలకల్లు గ్రామానికి చెందిన కామ్రేడ్ గఫూర్ సాహచరి షేక్ సలీమున్ జూలకల్లు గ్రామంలో మరణించారు. కామ్రేడ్ గఫూర్ సహచరిగా ఉద్యమకారులకు అన్ని విధాల సహకరిస్తూ, పేద ప్రజల కోసం తన శక్తి మేరకు కృషి చేసిన కామ్రేడ్ సలీమున్ కు పిడిఎం నివాళి అర్పించారు. నిరుపేద నూర్ భాషా (బీసీ) కులంలో గుంటూరులో జన్మించిన షేక్ సలీమున్ జూలకల్లు గ్రామంలో కామ్రేడ్ గఫూర్ జీవిత సహచరిగా అనేక పోరాటాలలో భాగమయ్యారు. కామ్రేడ్ గఫూర్ కుటుంబంపై రాజ్యం అనేక వేధింపులకు పాల్పడిన, కామ్రేడ్ గఫూర్ జైలుకెళ్లిన, కుటుంబ బాధ్యత తనపై పడ్డ, ఇంటికి ఎవరు వచ్చినా, వచ్చిన వారిపై ఎలాంటి వ్యతిరేకత కనబరచక, వారిని ఆదరించి అక్కున చేర్చుకోవడం ఆమె సహజ లక్షణం. జూలకల్లులో ఉన్న ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిడియం రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వరావు, నల్లపాటి రామారావు, జిల్లా అధ్యక్షులు షేక్ మస్తాన్వలి, బీసీ నాయకులు బాదుగున్నల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపిత బ్రహ్మా కుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నందు రక్తదాన శిబిరం





**నరసరావుపేట మేజర్ న్యూస్ :**
నరసరావుపేట పట్టణములోని బ్రహ్మ కుమారీస్ కార్యాలయము నందు ఆదివారం మెగా రక్త దాన శిబిరము స్థానిక ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారముతో జరిగినది. రాజయోగిని దాది ప్రకాశమని జి 18వ వర్ధంతికి అంకితము చేయబడినది. నరసరావుపేట పట్టణములో 24 మంది స్వచ్ఛందముగా రక్తమును దానము చేసి ఉన్నారు. ఆగస్టు 22 నుండి 25 వరకు దేశవ్యాప్తముగా 1500 సేవ కేంద్రములలో ఒకేసారి భారీ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నాము. ఈ ప్రచార లక్ష్యం ఒక లక్ష యూనిట్ల రక్తాన్ని సేకరించడం. ఈ కార్యక్రమము పట్టణ ఇన్చార్జి బి.కె అరుణ అక్కయ్య ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమములో ఈశ్వర రెడ్డి రెడ్ క్రాస్ చైర్మన్ ఎం ఆర్ శేష గిరి రావు రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కే ఎమ్ ఎన్ వి శ్రీనివాస గుప్తా కోశాధికారి డాక్టర్ రామ్ ప్రసాద్ రెడ్డి వాగ్దేవి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ పెరుమాళ్ళ సత్యనారాయణ దోగిపర్తి విజయ్ కుమార్ అయినవోలు సాంబశివరావు తదితర పెద్దలు పాల్గొన్నారు.

# జగన్ అసత్య ప్రచారాలతోనే రాజకీయాలు సాగిస్తున్నాడు : ఎమ్మెల్యే జూలకంటి



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :**
క్రిమినల్‌గా ఉండి రాజకీయ ముసుగు కప్పుకున్న జగన్, గత పది ఏళ్లుగా ప్రజలను మోసగించేందుకు పది రకాల అసత్య ప్రచారాలు చేశాడు" అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ సొంత బాబాయ్‌పై గొడ్డలి పోటును గుండెపోటుగా మార్చడం నుంచి మొదలుకొని, పింఛన్లపై దుష్ప్రచారం చేయడంలోనూ, చివరకు చేతిని దాచేసి దివ్యాంగుడు అవతారం ఎత్తడంలోనూ జగన్ నైపుణ్యం ప్రదర్శించాడన్నారు. ప్రజలను మోసం చేయడం, వాస్తవాలను వక్రీకరించడం జగన్‌కు సహజం అయిపోయిందని విమర్శించారు. ప్రజలు జగన్ చేసిన ప్రతి అసత్య ప్రచారాన్ని గుర్తుంచుకోవాలని, ఇకపై అలాంటి మోసపూరిత రాజకీయాలకు అవకాశం ఇవ్వకూడదని జూలకంటి పిలుపునిచ్చారు.

# మొబైల్ షాప్ ల సమస్యలు పరిష్కరిస్తా

**– అధ్యక్షునిగా ఎన్నికైన సెల్ బాబు**




**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**
గుంటూరు మొబైల్ షాప్ ఓనర్స్ అండ్ టెక్నీషియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా సెల్ బాబు, జుబేర్ లు ఎన్నికయ్యారు. ఆదివారం అరండల్ పేట లోని వైన్స్ కళ్యాణ మండపంలో నిర్వహించిన మొబైల్ షాప్ ఓనర్స్ అండ్ టెక్నీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల లో భాగంగా 2025–2027 కు సంబంధించిన ఎన్నికలు నిర్వహించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఉత్కంఠ భరితంగా సాగిన ఈ ఎన్నికలలో ఎన్నడూ లేని విధంగా గుంటూరు మొబైల్ షాప్ ఓనర్స్ అండ్ టెక్నీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల మొత్తం ఓట్లు 390 గాను 353 ఓట్లు పోలైనట్లు ఎన్నికల పరిశీలకులు మార్కండేయులు తెలిపారు. అధ్యక్షునిగా ఎన్నికైన సెల్ బాబుకు 185 ఓట్లు ప్రత్యర్థి మోబిన్ 160 ఓట్లు లభించాయి. అలాగే కార్యదర్శిగా పోటీ చేసిన జుబేర్‌కు 199 ఓట్లు, టి వేణుకు 150 ఓట్లు లభించాయి. అనంతరం కోశాధికారిగా క్లాసిక్ జిలానిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన సెల్ బాబు మాట్లాడుతూ గుంటూరు నగరంలో మొబైల్స్ షాపుల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉండి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. మొబైల్ షాపుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క మొబైల్ షాప్ ప్రతినిధికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యదర్శిగా ఎన్నికైన జుబేర్ మాట్లాడుతూ మొబైల్ షాపుల సమస్యలను పరిష్కరించడంలో తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన కోశాధికారి క్లాసిక్ జిలాని మాట్లాడుతూ మొబైల్ షాప్ సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన గుంటూరు మొబైల్ షాప్ ఓనర్స్ అండ్ టెక్నీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులకు పలువురు మొబైల్ షాప్ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ సుభాని, ఈసీ మెంబర్స్ ఆర్ శ్రీధర్, జల్సా జానీ, జి నరేష్, బి నరేష్ మున్నా మొబైల్స్ మున్నా, మక్బుల్, నాగ వేను, మార్కండేయులు, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# కాపులకు సముచిత స్థానం కల్పించాలి

**– జనసేన పార్టీ నాయకులు చందు సాంబశివరావు**





**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
కూటమి పార్టీలకు అధికారాన్ని కట్టబెట్టిన విషయంలో కాపు సామాజిక వర్గం కీలక పాత్ర పోషించిందని, కావున కాపులకు సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జనసేన పార్టీ నాయకులు చందు సాంబశివరావు అన్నారు. కాపు సంఘం మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు తిరుమల శెట్టి కొండలరావు ఆధ్వర్యంలో కాపుల ఆత్మీయ సమావేశం ఆదివారం ఆటోనగర్ ఎదురుగా గల ఆయన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి కాపు సంఘం నాయకులు, రంగిశెట్టి ఫౌండేషన్ అధినేత రంగిశెట్టి రమేష్ అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో చందు సాంబశివరావు మాట్లాడుతూ ఐక్యంగా ఉండి కాపు సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్తీక మాసం సమీపిస్తున్న నేపథ్యంలో వన సమారాధనకు సమాయత్తం అయ్యేందుకు మంగళగిరిలో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. 2004 నుంచి కాపు సామాజిక వర్గం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ వస్తోందని అన్నారు. ఓట్లు వేసి కూటమి పార్టీలకు అధికారాన్ని కట్టబెట్టిన విషయంలో కాపు సామాజిక వర్గం వారు కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. అయినప్పటికీ రాజకీయంగా సరైన ప్రాధాన్యత లేదని చిన్న చూపు చూస్తున్నారన్న అభిప్రాయం కాపుల్లో వ్యక్తం అవుతోందని పేర్కొన్నారు. స్థానికంగా ఉన్నటువంటి పరిస్థితులను జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. కాపులకు సముచిత స్థానాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన వెల్లడించారు. కాపు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తిరుమల శెట్టి కొండలరావు మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు అధికారంలో ఉన్న టిడిపి కాపులకు ఐదు శాతం రిజర్వేషన్లను కల్పించిందని పేర్కొన్నారు. వైయస్ఆర్సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వేషన్లను రద్దు చేసిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో రిజర్వేషన్లను కొనసాగించాలని కాపు కార్పొరేషన్ కు నిధులను కేటాయించి రుణాలను పునరుద్ధరించాలని కోరారు. మంగళగిరి నియోజకవర్గంలో కాపు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. కాపులకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ప్రాధాన్యత కల్పించాలని కోరారు. నియోజకవర్గంలో కృష్ణదేవరాయలు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఆయా సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్తామని పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత పాలకులపై ఉందని అన్నారు. నారా లోకేష్ ఆయా సమస్యలను పరిష్కరిస్తారని నమ్మకం తమకు ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ఏపీఎస్పీ రిటైర్డ్ ఆర్ ఐ తాటి కృష్ణారావు నాయుడు, కాపు సంఘం నాయకులు మొహమాటం అనిల్, జొన్న రాజేష్, చవ్వాకుల కోటేష్ బాబు, సిగిరి శెట్టి రాజా రమేష్, వీరిశెట్టి వెంకటేశ్వరరావు, కోలా సౌభాగ్యరావు, సాదు చంద్రశేఖర్, కాపరౌతు సుందరయ్య, తమ్మెల శివకుమార్, బండారు నాగేశ్వరరావు, చందు సూర్య, అంకం బాబు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



రూరల్ సీఐ శ్రీనివాసరావు

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** వినాయక విగ్రహ ప్రతిష్ట పందిళ్లు, మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి పోలీసులు అనుమతి పొందాలని రూరల్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడిలో వినాయక చవితి వేడుకలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ శ్రీనివాసరావు, మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినం సందర్భంగా గ్రామ పంచాయితీ, సచివాలయం, మున్సిపల్, ఫైర్, విద్యుత్ పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద ఇసుక, నీళ్లను ఏర్పాటు చేసుకొని తగిన ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. మండపాలలో దీపారాధన ,విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రాత్రి పది గంటల నుండి ఉదయం 6 గంటల వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ లౌడ్ స్పీకర్లను ఉపయోగించరాదని తెలిపారు. మండపాల వద్ద రాత్రి సమయాలలో కమిటీ వారు, ప్రతినిధులు తప్పనిసరిగా కాపలా ఉండాలని సూచించారు. ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ రద్దీ నివారించేందుకు ఉత్సవ నిర్వాహకులు తమ సభ్యులను కేటాయించుకోవాలని, నిమజ్జనానికి వెళ్లే వాహనంపై మద్యం లేదా మత్తు పదార్థాలు సేవించిన వారు ఉండరాదని అలాగే మైనర్లు ఉండకూడదని సూచించారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది కలిగించరాదన్నారు. విగ్రహాన్ని ఏర్పాటు చేసే నిర్వాహకులు, కమిటీ సభ్యులు తప్పనిసరిగా పోలీస్ వారి నిబంధనలు పాటించాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన తలెత్తితే పూర్తి బాధ్యత నిర్వాహకులు కమిటీ సభ్యులు పైనే ఉంటుందని తెలిపారు. ప్రజలందరూ వినాయక చవితి పండుగను సంప్రదాయపద్ధంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ పెదవడ్లపూడి గ్రామ ప్రజలు వినాయకచవితి పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ప్రజలందరూ ఐక్యంగా, ఆనందంగా వినాయక నవరాత్రులను జరుపుకోవాలని సూచించారు. అలాగే పర్యావరణ హితంగా గణేశ విగ్రహాలను ప్రతిష్టించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామంలో శాంతియుత వాతావరణంలో పండుగ జరగాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశం లో మంగళగిరి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్, గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, అన్నే చంద్రశేఖర్, మొద్దుకూరి రమేష్, కఠారి సాంబయ్య, మినిగుల వెంకటేష్, జవ్వాది రామారావు, అన్నే నందకిషోర్, తదితరులు పాల్గొన్నారు.



## సత్తెనపల్లి 13వ వార్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** పట్టణంలో 13వ వార్డ్ టిడిపి నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఎన్టీఆర్ భవనంలో ఘనంగా నిర్వహిచటం జరిగింది. ముఖ్యఅతిధిగా రాష్ట్ర మహిళా సెల్ ఉపాధ్యక్షురాలు మన్నవ శారద దేవి హాజరైనారు. అధ్యక్షునిగా జక్కుల శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలుగా కొట్టూరు శ్రీలతాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి గన్నమనేని శ్రీనివాసరావు అధ్యక్షునిగా పోట్ల రామాంజనేయులు, చుక్కపల్లి శ్రీనివాసరావు, అంచా వీరయ్య, మత్సా తిరుపతిరావు, వినకొల్లు కుమారి, మంగలాపురి నాగేశ్వరరావు, తాళ్లూరి రామకృష్ణ, తదితర టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అరాచక పాలనతో కూటమి ప్రభుత్వం

**– ప్రజల చేతిలో తప్పదు గుణపాఠం**
**– ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి**



**గుంటూరు నగరపాలక సంస్థ మేజర్ న్యూస్ :**


అభివృద్ధిని గాలికొదిలి అప్రజాస్వామిక, అరాచక పాలనతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి మండిపడ్డారు. అందులో భాగంగానే దాడులు, దౌర్జన్యాలతో తెలుగుదేశం నేతలు రెచ్చిపోతున్నారని ఆయన ఆరోపించారు. విజ్ఞులైన ప్రజలు అంతా గమనిస్తున్నారనీ.. తగిన గుణపాఠం నేర్పించేందుకు సిద్ధంగా ఉన్నారనీ.. లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు.

పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం టి.అన్నవరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రసాద్‌పై శనివారం రాత్రి అదే గ్రామానికి చెందిన టీడీపీ నేతలు దాడి చేసారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడి గుంటూరులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రసాద్ చికిత్స పొందుతున్న సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పార్టీ నేతలతో కలిసి ఆదివారం ఉదయం ఆసుపత్రికి వెళ్లి ప్రసాద్ పరిస్థితిపై వైద్యులను ఆరా తీశారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందని ఆరోపించారు. ఒక పథకం ప్రకారం వరుసగా జరుగుతున్న దాడులే అందుకు నిదర్శనమని ఆయన నిందించారు. అందులో భాగంగానే పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం టి.అన్నవరంలో ప్రసాద్‌పై పాశవికంగా దాడి చేసినట్లు ఆయన చెప్పారు. ఆ గ్రామంలో తమకు ఎదురే లేకుండా చేసుకోవాలన్న ఏకైక లక్ష్యంతో ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలుస్తోందని పేర్కొన్నారు. కేవలం 2024 ఎన్నికల సమయంలో కూటమి నేతలు చేస్తున్న రిగ్గింగ్‌కు అడ్డుపడ్డాడనే కారణంగా భౌతిక అంతానికి పూనుకోవడం అత్యంత దుర్మార్గమని తెలిపారు. దీనికి తగిన మూల్యం చెల్లించుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయని లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు.

## ముటుకూరు పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక - స్కూల్ అభివృద్ధికి ముందడుగు

**దుర్గి మెజర్ న్యూస్ :**



పల్నాడు జిల్లా దుర్గి మండలం ముటుకూరు గ్రామంలోని జడ్పీ హెచ్‌ఎస్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత కొలిశెట్టి నాగేశ్వరరావు వహించారు. పూర్వ విద్యార్థులు తమ గురువులను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. చదివిన పాఠశాల అభివృద్ధి కోసం ఏదో ఒకటి చేయాలనే సంకల్పంతో, గోనుగుంట్ల మస్తాన్‌రావు, గోనుగుంట్ల సుబ్బారావు తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం 10వ తరగతిలో ప్రథమ స్థానం సాధించే విద్యార్థికి పదివేల రూపాయలు బహుమతిగా అందజేస్తామని ప్రకటించారు.

## కాలనీలో పర్యటించిన బిజెపి పార్టీ ఓబిసి మోర్చా అధ్యక్షులు



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని సంచార జాతుల కాలనీలో స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా ఆదివారం భారతీయ జనతా పార్టీ ఓబిసి అధ్యక్షులు గోపి శ్రీనివాస్ పర్యటించారు. ఈ నెల 30వ తేదీన విజయవాడలో జరగబోయే స్ఫూర్తి కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా కాలనీవాసులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు టి .రామకృష్ణ, బిజెపి సీనియర్ నాయకులు కే. జోగేంద్ర ప్రసాద్, టి. శ్రీధర్,పి .గణేష్,కె. కృష్ణ,పి .బ్రహ్మం, సిహెచ్.వెంకటేశ్వర రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మారెడ్డి సుబ్బారెడ్డి నివాళులర్పించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :**

ముప్పాళ్ళ మండలం దమ్మలపాడు గ్రామానికి చెందిన కొమ్మారెడ్డి సుబ్బారెడ్డి గారు అనారోగ్య కారణంగా మరణించారు. వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి సుబ్బారెడ్డి నివాసానికి వెళ్లి వారి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మారురి పద్మావతి రామలింగారెడ్డి (చిన్న) నాయకులు కళ్ళం శివరామిరెడ్డి,చావ రమేష్, బదిగం సాయికిరణ్ రెడ్డి, అన్నపురెడ్డి శివారెడ్డి, చామల అర్జున్ రెడ్డి,కోట్ల శివారెడ్డి, బదిగం రాజగోపాల్ రెడ్డి, కొమ్మారెడ్డి సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మహిళా మృతి

**తెనాలి, మేజర్ న్యూస్ :** ఆత్మహత్యాయత్నం చేసిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణ మారిస్‌పేట సీఎం కాలనీకి చెందిన షేక్ గౌసియా(55) కొంతకాలంగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతోంది. ఈ నేపథ్యంలో ఈ నెల 18న ఎలుకల మందు తిని ఆత్మహత్యాయత్నం చేయగా కుటుంబసభ్యులు వైద్యశాలకు తరలించారు. వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. వైద్యశాల నుండి వచ్చిన సమాచారం మేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారం



**పెదకూరపాడు ,మేజర్ న్యూస్ :**

క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ జరీనా జానీ ప్రమాణ స్వీకారానికి తరలిరావాలని పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, టిడిపి జిల్లా కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్ కోరారు. శనివారం స్థానిక పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు క్రోసూరు మార్కెట్ యార్డు ఆవరణలో ప్రమాణ స్వీకార బాధ్యతల కార్యక్రమం ఉంటుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బెల్లంకొండ గోపాలరావు, డిసి చైర్మన్ వడ్లమూడి అప్పారావు, పాటిబండ్ల బాలయ్య, సరిపూడి గోపి, గంగినేని చిన్న, షేక్ దిలీపు, షేక్ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ముంచింది జగన్

**– పూర్తి చేస్తుంది చంద్రబాబు**
**– రెవెన్యూ, స్టాంపులు & రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** పోలవరం ముంచింది జగన్ అయితే...పూర్తి చేస్తుంది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఆదివారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

పోలవరం ప్రాజెక్ట్ పై సీఎం చంద్రబాబు చర్చకు వస్తారా అంటూ మాజీ మంత్రి అంబటి రాంబాబు సవాల్ విసరడం చూస్తే నవ్వొస్తుంది. అసలు ఐదేళ్ల పాలనలో పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించి ఏ పని చేయకుండా వైసీపీ నేతలు సవాళ్లు విసరడం చూసి జనాలు నవ్వకుంటున్నారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో పోలవరం ప్రాజెక్ట్ ను వరదల్లో ముంచేశారు. రివర్స్ టెండరింగ్ అంటూ డయాఫ్రంవాల్ ను విధ్వంసం చేశారు. కేంద్రం ఇచ్చిన నిధులను దుర్వినియోగం చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క రూపాయి కూడా పోలవరం నిర్వాసితులకైనా, పునరావాసానికైనా ఖర్చు చేశారా? ఐదేళ్ల పాలనలో 3.40 శాతం పనులు కూడా చేయలేదు. బడ్జెట్ లో నిధులు కేటాయించలేదు. అసలు పోలవరం ప్రాజెక్ట్ నాకు అర్థం కావడం లేదు, ఎప్పుడు పూర్తవుతుందో కూడా చెప్పలేను అంటూ అంబటి చెప్పిన మాటలు మరిచిపోయినట్టు ఉన్నారు. జగన్ హయాంలో 26 నెలలపాటు జలవనరుల శాఖ మంత్రిగా పనిచేసిన అంబటి రాంబాబు రాష్ట్రంలో ఒక్క సాగునీటి ప్రాజెక్ట్‌నైనా సందర్శించి వేగంగా నిర్మించేందుకు చర్యలు తీసుకోలేదు. తన రాజకీయ జీవితంలో ఏదోఒకసారి మంత్రి పదవి అనుభవించి అపరజ్ఞానిలా అంబటి ఫీలవుతున్నారు. అసలు రాష్ట్రంలో ఏ ప్రాజెక్ట్ ను మీరు నిర్మించారో చర్చకు సిద్ధమా? అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుపోయి 33 మంది చనిపోయారు, గుండ్లకమ్మ, పులిచింతల, ఎర్రకాలువ ఇలా అనేక ప్రాజెక్టుల గేట్లు జగన్ రెడ్డి అసమర్థ పాలనలో కొట్టుకుపోయాయి. దమ్ముంటే వీటిపై చర్చకు వస్తారా? రాష్ట్రంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణను ఐదేళ్లు గాలికొదిలేసి దోపిడీలు, కుంభకోణాలు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పోలవరం పనులపై సీఎం చంద్రబాబు గారు సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు ముడుసార్లు పోలవరం ప్రాజెక్ట్ ను సందర్శించి నిర్వాసితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కేంద్రం నుండి రూ. 12,157 కోట్ల ప్రత్యేక ఆర్థిక సాయం సాధించాం. రూ. 990 కోట్లతో చేపట్టిన నూతన డయాఫ్రం వాల్ నిర్మాణం 500 మీటర్లు పూర్తయింది. ఎడమ కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయి. నిర్వాసితులకు ఆరేళ్ల తర్వాత పరిహారం సొమ్ము రూ. 1000 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశాం. ఆరు ప్యాకేజీల కింద రూ. 450 కోట్ల విలువలైన పనులకు శ్రీకారం చుట్టాం. రాష్ట్ర బడ్జెట్ లో పోలవరం ప్రాజెక్ట్ రూ. 6,705 కోట్లు కేటాయించాం. ఇప్పటివరకు పోలవరం పనులు 80 శాతం పూర్తయ్యాయి. ఈ 14 నెలల్లోనే 6 శాతం పనులు విజయవంతంగా పూర్తి చేశాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. మీలా పోలవరంపై ఐదు సార్లు అప్పుడు పూర్తవుతుంది, ఇప్పుడు పూర్తిచేస్తామని అబద్ధాలు చెప్పి ప్రజలను మభ్యపెట్టడం లేదు. చెప్పిన టైం ప్రకారం ప్రాజెక్ట్ ను పూర్తి చేసి ప్రజలకు సాగు, తాగు నీరు అందిస్తాం. అది మా నాయకుడి విజన్. నిజంగా దమ్ముంటే అంబటి రాంబాబు పోలవరంపై చర్చకు రావాలి. మేము చర్చకు సిద్ధంగానే ఉన్నాం. అసలు పోలవరం ప్రాజెక్ట్ గురించి మాట్లాడే అర్హత, నైతికత వైసీపీ నాయకులకు లేదని మంత్రి సత్యప్రసాద్ స్పష్టం చేశారు.

## లాక్డ్ హౌస్ మోనిటరింగ్ పై పర్యవేక్షణ చేపట్టాలి

**పెదకూరపాడు ,మేజర్ న్యూస్:** మహిళా పోలీసులతో పల్నాడు జిల్లా ఎస్పీ కంచె శ్రీనివాసులు జూమ్ మీటింగ్ ద్వారా శనివారం మాట్లాడారు. వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అల్లాలకు తావు లేకుండా మోనిటరింగ్ చేయాలన్నారు. పండుగ నిమిత్తం బయటకు వెళ్లేవారు లాక్డ్ హౌస్ మౌంటరింగ్ సిస్టం ద్వారా పర్యవేక్షణ ఉంటుందని ఆ విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వినాయక చవితి పందిళ్లలో సీసీ కెమెరాల పరిరక్షణ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సై గిరిబాబు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**



తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మహానేత నందమూరి తారక రామారావు విగ్రహాన్ని గుంటూరు స్తంభాల గరువు మెయిన్ రోడ్‌లో కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ఎన్టీఆర్ గారు కేవలం రాజకీయ నాయకుడు కాదు, తెలుగు ప్రజలకు ఆత్మవిశ్వాసం నింపిన మహానేత. ఆయన తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు ప్రతి పేదింటికి వెలుగులు నింపాయి. మహిళల సంక్షేమం, రైతుల అభివృద్ధి, బలహీన వర్గాల ఎదుగుదల కోసం చేసిన కృషి ఎప్పటికీ మరిచిపోలేనిది. మనం ఆయన చూపిన దారిలోనే నడుస్తూ ప్రజలకు సేవ చేయడం నిజమైన నివాళి" అని పేర్కొన్నారు. అనంతరం కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ గారు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన రాజకీయాలకు తెచ్చిన విలువలు, పేదల కోసం చేసిన సంక్షేమ పథకాలు నేటికీ ఆదర్శప్రాయాలు. విగ్రహాలు మహానుభావుల జ్ఞాపకాలను నిలబెట్టడం చాలా గొప్ప విషయం. కానీ వాటిని రోడ్ల మధ్యలో పెట్టడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకూడదన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా మంచి స్థలాల్లో విగ్రహాలు ఏర్పాటైతే నేను తప్పకుండా హాజరవుతాను, ఆశీర్వదిస్తాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కోవెలమూడి రవీంద్ర, తెలంగాణ శ్రీనివాస్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఎన్టీఆర్ గారి విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేశారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు.
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారీ వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.

టి.బాలు
బ్రాంచ్ మేనేజర్,
సెల్: 9440747307

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

విలేఖరులు కావలెను..

వినుకొండ : శావల్యాపురం, నూజెండ్ల
నరసరావుపేట : రొంపిచర్ల, నరసరావుపేట రూరల్
పెదకూరపాడు : బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి
సత్తెనపల్లి : నకరికల్లు
తెనాలి : తెనాలి రూరల్, కొల్లిపర
ప్రత్తిపాడు : పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు
మంగళగిరి : తాడేపల్లి, మంగళగిరి


## కెఎల్‌యులో స్కిల్ పలావర్ ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాస హ్యాకథాన్





**మంగళగిరి, మేజర్ న్యూస్ :** వడ్డేశ్వరం కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోని నైపుణ్య అభివృద్ధి విభాగం ద్వారా, సిఎస్ఇ, ఇసిఇ, ఎఐ డిఎస్, సిఎస్ ఐటి, ఐఒటి విభాగాలలోని బిటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల కోసం రూపొందించబడిన ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాస చొరవ స్కిల్ పలావర్ కార్యక్రమం మొదటి దశను విజయవంతంగా ప్రారంభించినట్లు స్కిల్ డెవలప్ మెంట్ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్ ఆదివారం తెలిపారు. ఈ మార్గదర్శక కార్యక్రమం హ్యాకథాన్‌లను స్పెషలైజేషన్ ఆధారిత ప్రొఫెషనల్ ఎలక్టివ్‌లు, పరిశ్రమలకు అవసరమైన స్కిల్ కోర్సుల విద్యా నిర్మాణంలోకి అనుసంధానిస్తుందని తెలిపారు. స్కిల్ పలావర్ అనేది విద్యార్థులలో స్వీయ-నిర్దేశిత అభ్యాసమని అన్నారు. బృంద సహకారం, వాస్తవ-ప్రపంచ సమస్య-పరిష్కార సామర్థ్యాలను పెంపొందించడానికి ఒక పరివర్తన వేదిక అని తెలిపారు. తద్వారా వారి ప్రీ-ఫైనల్ సంవత్సరం నాటికి వారిని పరిశ్రమకు సిద్ధంగా ఉంచవచ్చునని అభిప్రాయపడ్డారు. స్కిల్ పలావర్ యొక్క ఈ మొదటి దశ కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో అనుభవపూర్వక అభ్యాసాన్ని పెంపొందించడంలో, విద్యా-పరిశ్రమ సంబంధాన్ని బలోపేతం చేయడంలో కీలకమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. స్కిల్ పలావర్ యొక్క మరో దశ ఈ ఏడాది సెప్టెంబర్ లో జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మూడు-దశల విధానం ద్వారా రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. ఆచరణాత్మక, పరిశ్రమ-సంబంధిత నైపుణ్యాలను పెంపొందించడానికి రూపొందించబడిందన్నారు. మొదటిది లెర్నాథాన్ - వాస్తవ ప్రపంచ సమస్య ప్రకటనలపై పరిశ్రమ నిపుణులతో ఇంటరాక్టివ్ సెషన్‌లు కాగా, రెండవది వర్చువల్ సమీక్ష - డొమైన్ నిపుణులచేత ఇన్-సెమిస్టర్ మూల్యాంకనం అని అన్నారు. మూడవది హ్యాకథాన్, ఓపెన్ హౌస్ - తుది ఆన్‌సైట్ మూల్యాంకనంతో పాటు పరిష్కారాల ప్రదర్శన అని స్పష్టం చేశారు. స్కిల్ పలావర్ యొక్క మొదటి దశ ఈ నెల 2, 3 తేదీలలో జరిగిందన్నారు. రెండవ దశలో భాగంగా హ్యాకథాన్‌ల దశ 2 ఇప్పుడు ఈ నెల 23, 24 శని, ఆదివారాలలో జరిగిందన్నారు. క్లౌడ్ టెక్నాలజీస్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్, డేటా అనలిటిక్స్, గేమ్ డెవలప్‌మెంట్, ఎంబెడెడ్, ఐఒటి సిస్టమ్స్ డిజైన్ వంటి ఐదు కీలకమైన సవాలు ప్రాంతాలలో శక్తివంతమైన భాగస్వామ్యంతో ఈ స్కిల్ ఫలావర్ నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు తమ మూల్యాంకనం పూర్తయ్యే నాటికి పూర్తి స్థాయిలో పారిశ్రామిక రంగాలకు అవసరమైన నైపుణ్యంతో సిద్ధంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ హాకథాన్ కు పరిశ్రమ నిపుణులు క్లౌడ్‌క్యూ హక్ థాన్ నిపుణులు రెస్మెడ్ బెంగళూరు నుండి సీనియర్ డెవ్‌ఆప్స్ ఇంజనీర్ రుషికేశ్వర్ రెడ్డి, సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్ హ్యాకథాన్ నిపుణులు ఇండియన్ సర్వర్స్ సిఇఒ, ఎయిమర్ సొసైటీ అధ్యక్షుడు డి సాయి సతీష్, డేటా ఆధారిత భావోద్వేగాల హాక్ థాన్ నిపుణులు న్యూఢిల్లీలోని మాంగోడిబి సీనియర్ కన్సల్టింగ్ ఇంజనీర్ ఆదిత్య దువా, గేమ్‌ఫోర్జ్ హాక్ థాన్ నిపుణులు తాలా ఎలెక్సీ టీమ్ లీడ్ శివ కిషోర్ ఎం, ఐఒటి ఫ్యూజన్ హ్యాక్ థాన్ నిపుణులు కెఫిట్ టెక్నాలజీస్ లిమిటెడ్ సీనియర్ టెక్నికల్ లీడ్ ఎం ప్రవీణ్ కుమార్ తదితరులు హ్యాక్ థాన్ లో పాల్గొని విద్యార్థులకు ఆయా రకాల టెక్నాలజీలపైన అవగాహన కల్పించడంతో పాటు వినియోగ కేసులు, సాంకేతిక అడ్డంకులు, అభివృద్ధి వ్యూహాలపై వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి కెఎల్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి రాజేష్ కన్వీనర్‌గా నాయకత్వం వహించారు. సిఎస్ఇ, ఇసిఇ, ఎఐ డిఎస్, సిఎస్ ఐటి, ఐఒటి విభాగాల అధిపతులతో పాటు ఇతర అనుబంధ డొమైన్‌ల నుండి విభాగ అధిపతులు, స్పాక్‌ల బృందంతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. లెర్నాథన్‌లో రాత్రి సమయంలో అత్యంత విలువైన విషయాల పట్ల అవగాహన కల్పించారు. ఆ తర్వాత విద్యార్థి బృందాలు ఓర్పు, ఆవిష్కరణ, జట్టు కృషిని నొక్కి చెప్పే కార్యాచరణ ప్రణాళికల యొక్క ప్రదర్శనలు ఉదయం జరిగాయి. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ జిపిఎస్ వర్మ, ప్రో విసిలు డాక్టర్ వెంకట్రామ్, డాక్టర్ కె రాజశేఖరరావు ఈ కార్యక్రమానికి మార్గదర్శకత్వం వహించారు.

## కేంద్ర మంత్రిని కలిసిన జాతీయ అధ్యక్షులు అట్లూరి విజయ్ కుమార్



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** భారత జాతీయ దళిత క్రైస్తవ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు అట్లూరి విజయ్ కుమార్ నాయకత్వంలో జాతీయ అధ్యక్షులు కోలా ప్రసాదు సహాయ సహకారాలతో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద దీక్ష చేపట్టడం జరిగింది, ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అరుణ్ కుమార్ జాతీయ అధ్యక్షులు కోలాప్రసాద్ ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు అధ్యక్షులు గోదా జాన్ పాల్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ గత 22 సంవత్సరాల నుంచి సామాజిక ఉద్యమ నేత అట్లూరి విజయ్ కుమార్ దళిత క్రైస్తవులని ఎస్సీ హోదా కల్పించాలని సుదీర్ఘ పోరాటం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి పార్లమెంట్ ప్రతిపక్ష నేత కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, బాబు జగజ్జీవన్ రావు కుమార్తె మాజీ లోక్సభ స్పీకర్ మీరా కుమారి, మాజీ గవర్నర్ సుశీల్ కుమార్ షిండే జాతీయ ఎస్సీ సెల్ అధ్యక్షులు మాజీ ఐఏఎస్ కొప్పుల రాజు వంటి పెద్ద పెద్ద జాతీయ నాయకులను కలసి దళిత క్రైస్తవులు అనేకమైన ఇబ్బందులు పడుతున్నారు క్రైస్తవ హక్కులను కాలరాస్తున్న బిజెపి నాయకులు తిప్పికొట్టే ఒక దిశగా మేము పోరాటం చేస్తున్నాము అని, ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగాన్ని కాపాడాలని అనేకమైన ఉద్యమాలు చేస్తూ ఉన్నాము అని జాతీయ నాయకులకు తెలియజేశామన్నారు అంతేకాదు జాతీయ స్థాయిలో కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలిసి క్రైస్తవ మనోభావాలను దెబ్బతీస్తున్న మోడీ మొండి వైఖరిని తిప్పికొట్టే దిశగా మేము చేస్తున్న ఈ ఉద్యమానికి సహాయ సహకారాలు అందించమని కోరాము అన్నారు ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపించిన కేంద్ర గవర్నమెంట్ దళితులు పట్ల దళిత క్రైస్తవుల పట్ల ఒక చలన భావాన్ని చూపిస్తున్నారు తప్ప దళితుల హక్కులను కాపాడలేకపోతున్నారని ఏళ్ల తరబడి వేతన పడుతున్నామన్నారు. సందర్భంగా న్యూఢిల్లీ పార్లమెంట్లో కేంద్ర సహాయ మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్‌నీ కలిసి మీ ద్వారా బిజెపి ప్రభుత్వానికి ప్రధాని నరేంద్ర మోడీకి జాతీయ హోమ్ మినిస్టర్ అయిన అమిత్షా ఒంటి నాయకులు కి తెలియజేయవలసిందిగా మంత్రి వారిని అడగటం జరిగింది అన్నారు. అంతేకాదు ఇదేవిధంగా బిజెపి ప్రభుత్వం వైఖరి మార్చుకోకుండా దళితులు పట్ల దళిత క్రైస్తవుల పట్ల వివక్షతో ఉంటే రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ నరసరావుపేటలో పుట్టిన భారత జాతీయ దళిత క్రైస్తవ పోరం ఆధ్వర్యంలో అందరం కలిసికట్టుగా ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీలు అందరం కలిసి నడుంబిగించి ఒక ఉవ్వెత్తు ఉద్యమాన్ని రూపొందించి ఎవరైతే దళిత క్రైస్తవుల పట్ల దళితుల పట్ల వివక్ష చూపిస్తున్న నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తే విధంగా బిజెపి నాయకులను వారి గ్రామాల్లో తిరగనీయకుండా అడ్డుకుంటామని పిలుపునిస్తున్నామని పై నాయకులు అన్నారు. మేము చేపడుతున్న ఈ ఉద్యమానికి సపోర్ట్ చేస్తున్న జాతీయ మాల మహానాడు, జాతీయ కాపు సంఘ నాయకులు, మరియు జాతీయ ఎంఆర్పిఎస్ నాయకులు, ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీలుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

## ఏపీజేఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**- జిల్లా ప్రధాన కార్యదర్శిగా తూమాటి ఎన్నిక**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఏపి ఎన్‌జిఓస్ హాల్ లో ఆదివారం ఏపిజెఎఫ్ గుంటూరు జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు అనంతరం జరిగిన ఏపిజెఎఫ్ సర్వసభ్య సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు. వ్యవస్థాపకులు, ఏపీజేఎఫ్. మాజీ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణాంజనేయులు మాట్లాడుతూ ఏపిజెఎఫ్ వ్యవస్తాపక లక్ష్యాలు, సాధించిన విజయాలు మరొక సారీ ఆయన గుర్తు చేశారు. తదనంతరం, ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షులు శివరాజేషు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాములో పాత్రికేయులకు యిబ్బంది కలిగించే విధంగా ఉన్న పాత జీవో ను రద్దుచేసి కొత్త విధి విధానాల రూపకల్పనతో విడుదలైన జీవో. ఎంఎస్. నంబర్ : 84, తేదీ : 19.08.2025 పై మరింత చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు., పాత్రికేయ రంగంలో ఉన్న ప్రతి ఒక్కరికీ అక్రిడేషన్ అందే విధంగా, అక్రిడేషన్ ఉన్నా లేకున్నా పాత్రికేయులు అందరికీ ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు., పాత్రికేయులు అందరికీ ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు, పాత్రికేయులకు వర్తించే యాక్సిడెంటల్ బెనిఫిట్స్ సహజ మరణానికి కూడా వర్తింపజేయడం ప్రస్తుత పరిస్తితుల్లో ఎంతో అవసరం అన్నారు. ఇలాంటి మౌలికమైన సమస్యలపై తమ అవిశ్రాంత పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.. కొందరు పాత్రికేయులు కోవిడ్ సమయంలో రద్దుచేసిన రైల్వే రాయితీల గురించి ప్రస్తావించగా... ఆ సమస్యకూడా తమ దృష్టిలో ఉందని, తమ పోరాటంలో అదికూడా ఒక అంశమని స్పష్టం చేశారు. తదనంతరం పరిశీలకులుగా హాజరైన రాష్ట్ర కమిటీ నాయకుల సమక్షంలో సభ్యుల హర్షధ్వానాల మధ్య గుంటూరు జిల్లా కమిటీని సభ్యులను ఎన్నుకున్నారు. సి. హెచ్. రంగారావుని, జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నారు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా,... తూమాటి. శ్రీనివాసరావు. ను. ఎన్నుకొన్నారు. కార్యవర్గాన్ని కూడా ప్రకటించడంతో సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూమాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రెస్ క్లబ్ ఏర్పాటు కు, పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.